మంగళవారం 26 సెప్టెంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సిల్క్ డెవలప్మెంట్ వ్యవహారంలో రెండేళ్ల కిందట కేసు నమోదు చేశారు. నేను తప్పుచేసినట్టు ఇప్పటికీ మీ దగ్గర ఆధారాలు లేవు. అయినా నన్ను అరెస్టు చేశారు. 18 రోజులు గడిచినా నన్ను తప్పుపట్టడానికి మీకు చిన్న అస్కారం కూడా లేకుండా పోయింది. నేను ఎలాంటి తప్పు చేయలేదనడానికి ఇదే తిరుగులేని రుజువు.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

చంద్రబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై విచారణను నేటికి వాయిదా వేసిన ఏసీబీ కోర్టు 3

టీడీపీ హయాంలోనే మహిళా సాధికారత: పంచుమర్తి 6

గ్రామ, వార్డు సచివాలయాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం: కాగ్ 7

# రాష్ట్రం కోసం కష్టపడటమే చంద్రబాబు చేసిన తప్పా?



- ప్రజల మనిషి చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు
- ప్రజల ఆదరాభిమానాలే ఆయనకు కొండంత అండ
- సింహంలా బయటకొచ్చి మీకోసం మళ్లీ పని చేస్తారు
- ప్రజల సొమ్ముకోసం ఆశపడే కుటుంబం కాదు మాది
- మా సంస్థలో 2 శాతం వాటా అమ్ముకున్నా రూ.400 కోట్లు వస్తాయి
- మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- జగ్గంపేట నిరసన దీక్షలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

2

## తొలి నుంచీ మహిళలకు కొండంత అండగా టీడీపీ!



- ఎన్టీఆర్, చంద్రన్నతోనే మహిళా సాధికారత
- వైసీపీ దుర్మార్గ పాలనలో భద్రత కరువై బిక్కుబిక్కుమంటున్న మహిళలు
- నాసిరకం మద్యంతో వారి మాంగల్యాలు తెంచుతున్న జగన్‌రెడ్డి

6

## ఇలాంటి తప్పుడు కేసు ఇంతవరకు చూడలేదు: అచ్చెన్నాయుడు



- ఆధారాల్లేకుండా చంద్రబాబుపై తప్పుడు కేసులు
- 17 రోజులుగా ఒక్క ఆధారం కూడా చూపించలేదు
- కుంటిసాకులతో చంద్రబాబును నాలుగు రోజులు అదనంగా జైల్లో ఉంచాలనుకుంటున్నారు
- చంద్రబాబుకు ఏం జరిగినా ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- అనుమతులు తీసుకుని వచ్చేవారం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభిస్తాం
- వచ్చే ఎన్నికల్లో టీడీపీది ఏకపక్ష విజయమే

3

## ప్రశ్నిస్తే దౌర్జన్యం.. నిలదీస్తే నిర్బంధం

### మహా నియంతలే మట్టిలో కలిసిపోయారు.. నువ్వెంత: లోకేష్



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న పార్టీ శ్రేణులపై జగన్‌రెడ్డి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. సోమవారం ఢిల్లీలో లోకేష్ మాట్లాడుతూ మహా నియంతలే మట్టిలో కలిసిపోయారు, నువ్వెంత..నీ అధికారమదం ఎంత సైకో జగన్.. అని ఆగ్ర హం వ్యక్తంచేశారు. ఐటీ ఉద్యోగుల ర్యాలీని అడ్డుకునేందుకు రాష్ట్రసరిహద్దులో యుద్ధవాతావరణం సృష్టించావు. అంగన్‌వాడీ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరితే, మహిళలు అని చూడకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధం అమలు చేశావు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న తెలుగుదేశం శ్రేణులపై ఉక్కుపాదం మోపుతున్నావు. ప్రభుత్వ అరాచక విధానాలు ప్రశ్నిస్తే దౌర్జన్యం, నిలదీస్తే నిర్బంధం.ప్రజా తిరుగుబాటుని అణిచివేస్తే, మరింత అధికమవుతుంది. నీ అరాచక పాలన అంతం ఖాయం. ఖాకీలని అడ్డుపెట్టుకుని ఇంకెన్నాళ్లీ ఫ్యాక్షన్ స్వామ్యం సైకో జగన్! ముందస్తు ఎన్నిక లొస్తే మూడు నెలలు, షెడ్యూల్ ప్రకారం జరిగితే ఆరు నెలల్లో సైకో జగన్ దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్ అని సోమవారం లోకేష్ విరుచుకుపడ్డారు.

# జగన్ ఆర్థిక ఉగ్రవాది



- రూ.3,30,500 కోట్ల ప్రజాసంపదను దిగమింగిన ధన పిశాచి
- 16 నెలల జైలు జీవితం... 38 క్రిమినల్ కేసులు.. 54 డిశ్చార్జ్ పిటిషన్లు... 158 స్టేలు... లెక్కకు మిక్కిలి ఐపీసీ సెక్షన్లు... మొన్ననే పూర్తైన పదేళ్ల బెయిల్ కాలం.. ఇదీ జగన్‌రెడ్డి సచ్ఛీలత
- అలాంటి వ్యక్తి నోట ఆర్థిక శుభాషితాలా?
- కుట్రలు.. కుతంత్రాలతో ఏ తప్పూ చేయని చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారు
- ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి
- జగన్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించే ప్రజా నాయకుడిని ఆదరించాలి
- టీడీపీ మాక్ అసెంబ్లీలో నిమ్మల రామానాయుడి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ వివరాలు

4,5

## టీడీపీ అంటే ఒక కుటుంబం..

### కార్యకర్తలు మా బిడ్డలు: నారా భువనేశ్వరి

- పసుపు జెండా రెపరెపల కోసం లాఠీ దెబ్బలు తింటున్న కార్యకర్తలు
- నిరసనల్లో మహిళల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణం
- చంద్రబాబు స్ట్రాంగ్ పర్సన్.. ఆయన్ను మానసిక క్షోభకు గురిచేయలేరు

2

చైతన్యరథం

# రాష్ట్రం కోసం కష్టపడటమే చంద్రబాబు చేసిన తప్పా?







జగ్గంపేట : రాష్ట్రం, ప్రజల కోసం కష్టపడటమే చంద్రబాబు చేసిన తప్పా అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రశ్నించారు. ప్రజల అదరాభిమానాలే చంద్రబాబుకు కొండంత అండ అని అన్నారు. ప్రజల సొమ్ముకోసం ఆశపడే కుటుంబం తమది కాదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గంలో మహిళలు, టీడీపీ నేతలు చేపట్టిన నిరసన దీక్షలో సొమవారం భువనేశ్వరి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సింహంలా బయటకు వచ్చి మీ కోసం మళ్లీ పని చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయన 45 ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలతోనే ముడిపడి ఉంది. ప్రజల్ని ముందుకు నడిపించడమే చంద్రబాబు లక్ష్యం. అవినీతి మరక అంటించి 17 రోజులుగా జైల్లో పెట్టారు. ఆయనేం తప్పు చేశాడని జైల్లో నిర్బంధించారు? ప్రజల సొమ్ము ఆయనేమీ తీసుకోలేదని భువనేశ్వరి స్పష్టం చేశారు.

### సేవే మాకు ఎన్టీఆర్ చూపించిన మార్గం

మా కుటుంబానికి ప్రజల సొమ్ము అవసరం లేదు. నేను హెరిటేజ్ కంపెనీ నడుపుతున్నా..అందులో 2 శాతం వాటా అమ్ముకున్నా రూ.400 కోట్లు వస్తాయి. మీ అందరికీ ఎన్టీఆర్ తెలుసు.. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని నమ్మే వ్యక్తి. అలాంటి వ్యక్తి నీడలో నేను పెరిగాను. నేను, బ్రాహ్మణి ఏనాడూ బయటకు రాలేదు.. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తున్నాను. మన రాష్ట్రంలో, దేశంలో ఎక్కడైనా విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వం కంటే ఎన్టీఆర్ ట్రస్టు ముందుంటుంది. సొమ్ముకోసం కాదు.. మీకోసం, ప్రజల కోసం మేము వస్తున్నాం. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 2వేల మంది అనాథ పిల్లలను ఉచితంగా చదివిస్తున్నాం..అలాంటి సేవే మాకు ఎన్టీఆర్ చూపించిన మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలు..ప్రజలు అనే తపిస్తుంటారు. ప్రజలకు ఏం చేద్దాం అన్నదానిపై ఆయన ఆలోచిస్తారని భువనేశ్వరి తెలిపారు.

### చంద్రబాబు సంపద సృష్టించే నాయకుడు

హైదరాబాద్‌లో రాళ్లు, రప్పలున్న ప్రాంతంలో హైటెక్ సిటీ నిర్మించారు. కనీసం సదుపాయాలు లేని ప్రాంతంలో హైటెక్ సిటీ ఏంటని అనాడు అందరూ నవ్వారు.. కానీ ఇప్పుడు అక్కడ లక్షలాది మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. చంద్రబాబు సంపద సృష్టించే నాయకుడు. కానీ నేడు ఆయన్ను జైల్లో నిర్బంధించారు. కుటుంబం ఏమైనా పర్వాలేదు..ప్రజలు ముందు అని ఆలోచించే వ్యక్తిని జైల్లో పెట్టినందుకు బాధ కలుగుతోంది. బ్రిటిష్ పాలకుల కాలంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి వ్యక్తులు జైలుకు వెళ్లారు.. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజల కోసం జైలుకు వెళ్లారు. రాష్ట్రం, ప్రజల కోసం కష్టపడటం తప్పా అని భువనేశ్వరి ప్రశ్నించారు.

### తెలంగాణ నుండి ఏపీకి రావడానికి వీసా కావాలా

స్కిల్ డెవలెప్మెంట్ ద్వారా లబ్ది పొందిన వారు ఉన్నత స్థానాల్లో ఉండి లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. యువత జీవితాలు మార్చడం తప్పా. మా కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు ఐటీ ప్రొఫెషనల్స్ హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరంవస్తుంటే పోలీసులు భయపెట్టి ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. సెల్ ఫోన్లు కూడా లాక్కున్నివారి వ్యక్తిగత సమాచారం తెలుసుకున్నారు. దీన్ని నేను ఖండిస్తున్నా. తెలంగాణ నుండి ఏపీకి రావడానికి వీసా కావాలా? ప్రజాస్వామ్యం దేశంలో ప్రజలకు ఎక్కడికైనా వెళ్లే హక్కుందని భువనేశ్వరి స్పష్టం చేశారు.

మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. ఎప్పుడూ బయటకురాని మహిళలు చంద్రబాబు కోసం బయటకు వచ్చారు. మహిళల్లో ఝాన్సీరాణి, దుర్గాదేవి శక్తి ఉంది.. మనందరినీ ముందుకు నడిపిస్తారు. మీ ప్రేమ, అభిమానం చంద్రబాబుకు కొండంత బలం. ప్రభుత్వం అనవసరంగా రెచ్చగొడుతోంది..ఆయన సింహంలా బయటకొచ్చి మళ్లీ మీకోసం పని చేస్తారని భువనేశ్వరి అన్నారు.



### అన్నవరం సత్యనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

జగ్గంపేట నిరసన దీక్షలో పాల్గొనకముందు అన్నవరం శ్రీసత్యనారాయణస్వామి వారిని నారా భువనేశ్వరి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, మాజీ ఎమ్మెల్యే కొండబాబు, జ్యోతుల నవీన్, ఎస్.ఎస్.వీ.వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ అంటేే ఒక కుటుంబం..

## కార్యకర్తలు మా బిడ్డలు: నారా భువనేశ్వరి

- పసుపు జెండా రెపరెపల కోసం లాఠీ దెబ్బలు తింటున్న కార్యకర్తలు
- నిరసనల్లో మహిళల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణం
- చంద్రబాబు స్ట్రాంగ్ పర్సన్..ఆయన్ను మానసిక క్షోభకు గురిచేయలేరు



రాజమహేంద్రవరం: టీడీపీ అంటే ఒక కుటుంబమని, కార్యకర్తలు మా బిడ్డల్లాంటి వారని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. టీడీపీ జెండా రెపరెపలాడటం కోసం కార్యకర్తలు లాఠీ దెబ్బలు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ నిరసనల్లో పాల్గొన్న మహిళల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే రాష్ట్రంలో ఎలాంటి నాయకత్వం ఉందో అర్థమవుతోందని అన్నారు. రాజమహేంద్రవరంలోని క్యాంప్ సైట్‌లో సోమవారం భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న శాంతియుత నిరసనలను సైతం అనుమతించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న అణచివేత ధోరణిని భువనేశ్వరి తీవ్రంగా తప్పుబట్టారు. కార్యకర్తలు మా బిడ్డలతో సమానం.. ఆ బిడ్డలు తల్లిదండ్రుల కోసం నేడు హింసకు గురవుతున్నారని, అక్రమ కేసులకు గురై జైలుకు వెళ్తున్నారని బాధను వ్యక్తం చేశారు. పార్టీ జెండా రెపరెపలాడాలని వారి జీవితాలనే ఫణంగా పెట్టారని, మహిళలు అన్న సంగతి కూడా మర్చిపోయి పోలీసులు ఇష్టానుసారంగా లాగిపడేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నేటి ప్రభుత్వ పాలన ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ ఘటనలే నిదర్శనమన్నారు. టీడీపీ కార్యకర్తలైన మా బిడ్డలు పార్టీకి వెన్నెముకలాంటి వాళ్లని, వాళ్లే లేకుంటే పార్టీ లేదని పేర్కొన్నారు. పోలీసులు ఏం చేసినా తమ బిడ్డలు బెదరరని, టీడీపీ కుటుంబానికి పెద్ద అయిన చంద్రబాబు కోసం బిడ్డల్లాంటి కార్యకర్తలు నిరాహార దీక్ష చేస్తుంటే లాఠీలతో కొట్టడం బాధాకరమన్నారు. వేటికీ బెదరకుండా పోరాటం చేస్తున్న, అండగా నిలుస్తున్న కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

### చిల్లర పనులతో చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేయలేరు

తప్పుడు కేసులతో చంద్రబాబును జైల్లో పెట్టిన ప్రభుత్వం ఆయన భోజనం చేసేందుకు కనీసం టేబుల్ కూడా సమకూర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడుకు భోజనం చేసేందుకు చిన్నపాటి సౌకర్యం కూడా కల్పించలేదన్నారు. అడ్వకేట్ లెటర్ పెట్టిన తర్వాత మాత్రమే ఆయనకు టేబుల్ ఏర్పాటుచేశారని అన్నారు. చంద్రబాబును మానసికక్షోభకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఇలాంటి చిల్లర ఆలోచనలతో చంద్రబాబును ఎవరూ మానసిక క్షోభకు గురి చేయలేరని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ధైర్యంగా, ఆత్మస్థైర్యంతో ఉన్నారన్నారు.

## నేడు సుప్రీం ముందుకు చంద్రబాబు

# క్వాష్ పిటిషన్

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్.. సుప్రీంకోర్టులో మంగళవారం ప్రస్తావనకు రానుంది. క్వాష్ పిటిషన్‌పై మంగళవారం ప్రస్తావించడానికి ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఆ కేసులో చంద్రబాబు పెట్టుకున్న క్వాష్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేయడంతో టీడీపీ అధినేత లాయర్లు సుప్రీం కోర్టుకు వెళ్లారు.

చంద్రబాబు కేసును సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా సోమవారం సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని లూథ్రా కోరారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వ్యవహారం అని... అక్కడ ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారని సిద్దార్థ లూథ్రా చెప్పారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సీజేఐ అడుగగా.. ఈనెల 8వ అరెస్టు చేశారని లూథ్రా చెప్పారు. దీంతో మంగళవారం మెన్షన్ లిస్ట్ ద్వారా రావాలని సీజేఐ సూచించారు.

ఏపీ ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదించిన ముకుల్ రోహత్గీ, సీఐడీ తరపున వాదించిన రంజిత్ కుమార్‌లు కూడా సుప్రీంకోర్టుకు హాజరయ్యారు. కాగా.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటీషన్‌పై హైకోర్టు తీర్పును చంద్రబాబు సవాల్ చేస్తూ సుప్రీంలో పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో శనివారం స్పెషల్ లీవ్ పిటిషన్‌ను లాయర్ గుంటూరు ప్రమోద్ కుమార్ దాఖలు చేశారు. దర్యాప్తు తుది దశలో ఉన్నందున జోక్యం చేసుకోలేమంటూ గత శుక్రవారం క్వాష్ పిటీషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. దీంతో 17(ఏ) సెక్షన్ చంద్రబాబుకు వర్తిస్తుందంటూ సుప్రీం కోర్టులో ఆయన తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు.

# ఇలాంటి తప్పుడు కేసు ఇంతవరకు చూడలేదు: అచ్చెన్నాయుడు



రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్ర బాబుపై పెట్టింది తప్పుడు కేసు అని తొలి నుంచీ చెబుతూనే ఉన్నామని, ఇలాంటి కేసు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇంతవరకు చూసిందిలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఒకరిపై కేసు పెట్టాలంటే తగిన ఆధారా లు ఉండాలి.. అవేవీ లేకుండా మా నాయకుడిని అన్యాయంగా జైలుకు పం పి, 16 రోజులుగా ఈ ప్రభుత్వం పిల్లిమొగ్గలు వేస్తోం దని మండిపడ్డారు.

సోమవారం ఆయన రాజమహేంద్రవరం జైల్లో ఉన్న చంద్రబాబునాయుడిని కలిసిన అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలు ప్రజలకు చెప్పకుండా సీఐడీ వాళ్లు ఎంపిక చేసుకున్న విషయాలనే బయటకు చెబుతున్నారన్నారు. ఒక కుట్ర ప్రకారం ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళు తోంది. ఎవరు ఏమి అడిగినా లేదనడం.. విచారి స్తున్నామనడం వీళ్లకు రివాజుగా మారింది. రెండు రోజులు సీఐడీ అధికారులంతా కలిసి చంద్రబాబు ని 33ప్రశ్నలు అడిగారు. ఒక్క ప్రశ్న కూడా సరైం ది లేదు. ఫలానా అధికారికి ఎందుకు చెప్పారు. శిక్షణా కేంద్రాలు మీరెందుకు తనిఖీ చేయలేదు. మొత్తం ప్రాజె క్టును మీరెందుకు పర్య వేక్షించలేదనే పనికిమాలిన ప్రశ్నలతో కాలయాపన చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగినట్టు దుష్ప్రచారం చేయడం తప్ప, ఇన్ని రోజులైనా ఒక్క రూపాయి ఫలానా మార్గంలో ఫలానా వ్యక్తి నుంచి చంద్రబాబుకి.. వారి కుటుంబ సభ్యులకు వచ్చిన ట్టు నిరూపించలేకపోయారు. మానాయకుడిని అధి కారులుఅడిగిన అన్నిప్రశ్నలకున్యాయ సలహా తీసు కుని వివరంగా మంగళవారం సమాధానంఇస్తాం. అలానే 400పేజీల సీఐడీ రిమాండ్ రిపోర్ట్‌ను కూడా పరిశీలిస్తామని అచ్చెన్నాయుడు చెప్పారు.

**ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు**

తాను 16 నెలలు జైల్లో ఉన్నాడు కాబట్టి.. ఏ తప్పూ చేయని చంద్రబాబుని కొన్నాళ్లైనా జైల్లో ఉంచాలనే పిచ్చితనంతోనే జగన్ ఈ పనిచేశాడు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పేద, మధ్య తరగతి యువత మేధస్సు, శక్తి సామర్థ్యాలకు ఇన్నొవేషన్ టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి తెలుగు యువతను ప్రపంచంలో మేటిగా నిలిపిన వ్యక్తిని ఇలా చేయడంపై యువతీ యువ కులంతా ఆగ్రహంతో ఉన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి.. లక్షలకోట్ల బడ్జెట్‌ను రాష్ట్రా భివృద్ధి, సంక్షేమానికి ఖర్చుచేసిన వ్యక్తి రూ.300కోట్ల అవినీతి చేశాడని చెప్పడం సిగ్గుచేటు. తప్పుచేసి జైలు కెళ్లిన వాడి గురించి ప్రజలు పట్టించుకోరు. కానీ రాష్ట్రం కోసం, ప్రజలకోసం నిరంతరం తపించే నాయ కుడిని అన్యాయంగా జైలుకు పంపడంపై తెలుగు రాష్ట్రాలతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల్లోని యువత రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతోంది. హైద రాబాద్‌లోని ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్ధతుగా నిరసన తెలుపుతూ రాజమహేంద్రవరం రావడానికి ప్రయత్నిస్తే పోలీసలుతో కలిసి ఈ ప్రభుత్వం అల్లక ల్లోలం చేసింది.అన్యాయంగా ఐటీ ఉద్యోగుల్ని వేధిం చి,రాక్షసానందం పొందింది. ఈప్రభుత్వం.. ఈ ముఖ్య మంత్రి ఎన్నిచేసినా చంద్రబాబు ధైర్యాన్ని, ఆత్మ విశ్వా సాన్ని తగ్గించలేరని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**చంద్రబాబుపై నిఘా ఉంది... ఆయనకు ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

చంద్రబాబు భద్రతపైనే మాకు చాలా అనుమానా లున్నాయి. ఆయన ఆరోగ్యం కూడా బాగోలేదు. జైలు సూపరింటెండెంట్ నిబంధనల ప్రకారమే నడుచుకుం టున్నా.. ఆయనపై ప్రభుత్వ నిఘా ఉంది. జైల్లో దోమ లు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే ఒక ఖైదీ డెంగ్యూతో చనిపోయారు. ఆ సమస్యపై సూపరింటెండెంట్‌తో మాట్లాడాను. తన గురించి ఆందోళన చెందవద్దని మాకు చెప్పడంతో పాటు.. టీడీపీ శ్రేణులు మరింత పట్టుదలతో ఈ దుర్మార్గ ప్రభుత్వంపై పోరాడాలని చంద్రబాబు సూచించారు. టీడీపీ పోరాటంతోనే రాష్ట్రా నికి, ప్రజలకు మంచి రోజులు వస్తాయని మా నాయకు డు సూచించారని అచ్చెన్నాయుడు చెప్పారు.

**వచ్చేవారం నుంచి తిరిగి యువగళం**

యువగళం పాదయాత్ర వచ్చేవారం నుంచి ప్రారం భమవుతుంది. ఏమీ లేని కేసులో ఏ విచారణ కోరితే మాత్రం ఏమిటి ఉపయోగం? సీఐడీ అధికారులే ఏం ప్రశ్నలు అడగాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. అధికారులకు పోస్టింగ్‌లు ముఖ్యమంత్రి ఇవ్వరని కూడా తెలియకుండా ప్రశ్నలు అడిగితే ఎలా? జనసేన కార్యకర్తలతో కలిసి ఉమ్మడిగా కార్యక్రమాలు చేపట్టాలని మేం ఇప్పటికే పిలుపునిచ్చాం. సీఐడీ వేసే పిటిషన్లు అన్నీ కేవలం చంద్రబాబును ఎక్కువ కాలం జైల్లో ఉంచి, శునకానందం పొందాలన్న పాలకుల ఆదేశాలతో వేస్తున్నవే. చంద్రబాబుపై పెట్టింది తప్పుడు కేసు అని.. కక్షసాధించడానికి పెట్టిందని చిన్నపిల్లలు కూడా చెబుతున్నారు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 26 హౌస్ కమిటీలు వేసి ఏం సాధించాడు? జగన్ తల్లి విజయమ్మ కూడా చంద్రబాబుపై పిషన్లు వేసి కోర్టులకు వెళ్లి ఆధారాలు లేక చివరకు తన పిటీషన్లు వెనక్కు తీసుకున్నారు. వాళ్లిద్దరి వల్లా కానిది ఇప్పుడు ఈయన వల్ల అవుతందా? చంద్రబాబుకి ఏం జరిగినా.. కర్త, కర్మ, క్రియా అంతా ఈ ప్రభుత్వమే అవుతుంది? సీఐడీ అధికారుల ప్రశ్నలకు చంద్రబాబు నిర్భయంగా సమాధానలిచ్చారు. కొందరైతే మేం మిమ్మల్ని ప్రశ్నిస్తున్నామా.. మీరు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారా అని నోరెళ్లబెట్టారు. తప్పు చేయలేదు కాబట్టే చంద్రబాబు నిర్భయంగా సమాధానమిచ్చారని అచ్చెన్నాయుడు తెలిపారు.

**బొత్స గుండు గీయించుకోవడం ఖాయం**

సంక్రాంతికి కాకపోయినా.. ఎప్పుడైనా సరే మంత్రి బొత్స సత్యనారాయణ గుండు గీయించు కోవడం ఖాయం. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలిచేది టీడీపీనే. అన్ని సర్వేలు అదే విషయం చెబుతున్నాయి. ప్రజల మనసుల్లో కూడా అదేఉంది.తెలుగుదేశం పార్టీలో ప్రతి నాయకుడు.. కార్యకర్త చంద్రబాబునాయుడే. పోలీసులు అణచి వేయకపోతే పరిస్థితి ఎలా ఉండేదో ఈ ప్రభుత్వం ఊహకు కూడా అందదు. చంద్రబాబు అరెస్ట్ పై ప్రజలు స్వచ్ఛందంగా నిరసన తెలుపుతున్నారని అచ్చెన్నాయుడు అన్నారు.

**అజ్ఞానుల ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు**

పార్టీ అధ్యక్షుడు..తండ్రి జైల్లో ఉంటే ఆయన్ని బయటకు తీసుకురావడానికి అవసరమైన న్యాయపరమైన వ్యవహారాలు చక్క బెట్టడానికి, దేశంలోని అన్ని పార్టీలకు రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలు తెలియచేయడానికి, జాతీయ మీడియాకు వాస్తవాలు తెలియచేయడానికి లోకేశ్ ఢిల్లీలో ఉన్నారు. కేసులు, అరెస్టులకు భయపడి కాదు.. అజ్ఞానులు వారి అల్పసంతోషం కోసం పది రకాలుగా మాట్లాడతారు. వాటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన పని లేదని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు.

చంద్రబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై విచారణను

## నేటికి వాయిదా వేసిన ఏసీబీ కోర్టు

విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి టీడీపీ అధినేత చంద్రబాబుకు సంబంధించిన పిటిషన్లపై విచారణను విజయవాడలోని ఏసీబీ కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. చంద్రబాబు పెట్టుకున్న బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌లపై అదేరోజు విచారిస్తామని తెలిపింది.

సీఐడీ కస్టడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులను ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌పై ముందు వాదనలు వినాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులు, కస్టడీ పిటిషన్‌పై వాదనలు వినాలని సీఐడీ న్యాయవాదులు అభ్యర్థించారు. దీంతో కోర్టు రెండింటిపైనా విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. రెండింటిపై ఒకేసారి ఆదేశాలను వెలువరిస్తామని తెలిపింది. అంతకు ముందు రెండు రోజుల కస్టడీ వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సీఐడీ అందజేసింది. మరో ఐదు రోజులు చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఇలా ఉంటే చంద్రబాబు జుడిషియల్ కస్టడీని అక్టోబర్ 5వ తేదీ వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## ధైర్యంగా ఉండండి.. ప్రజలకు బాసటగా నిలవండి

**నారా భువనేశ్వరి, బ్రాహ్మణితో చంద్రబాబు**

రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగాకంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును సోమవారం ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణితో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కలిశారు. ఈ ములాఖత్ కు జైలు అధికారులు 40 నిమిషాల సమయం ఇచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వరి, బ్రాహ్మణి.. చంద్రబాబు ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో పరిస్థితులపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు చూపకుండా సీఐడీ అధికారులు విచారించారనన్నారు. ధైర్యంగా ఉండాలని బ్రాహ్మణిని ప్రత్యేకంగా కోరారు. చంద్రబాబును చూసి కంటతడి భువనేశ్వరి కంటతడి పెట్టుకోగా అధైర్య పడవద్దని.. నిబ్బరంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. లోకేశ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు బాసటగా నిలవాలన్నారు.

చంద్రబాబుకు ప్రపంచ వ్యాప్తంగా లభిస్తున్న మద్దతును బ్రాహ్మణి వివరించారు. ప్రభుత్వం నిరసనకారులపై కక్షపూరితంగా వ్యవహరించడాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ కోసం త్యాగాలకు సిద్ధంగా ఉండాలని చంద్రబాబు సూచించారు.









చైతన్యరథం

# జగన్ ఆర్థిక ఉగ్రవాది

- రూ.3,30,500 కోట్ల ప్రజాసంపదను దిగమింగిన ధన పిశాచి
- 16 నెలల జైలు జీవితం... 38 క్రిమినల్ కేసులు.. 54 డిశ్చార్జ్ పిటిషన్లు... 158 స్టేలు... లెక్కకు మిక్కిలి ఐపీసీ సెక్షన్లు... మొన్ననే పూర్తైన పదేళ్ల బెయిల్ కాలం.. ఇదీ జగన్‌రెడ్డి సచ్ఛీలత
- అలాంటి వ్యక్తి నోట ఆర్థిక శుభాషితాలా?
- కుట్రలు.. కుతంత్రాలతో ఏ తప్పూ చేయని చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారు
- ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి
- జగన్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించే ప్రజా నాయకుడిని ఆదరించాలి
- టీడీపీ మాక్ అసెంబ్లీలో నిమ్మల రామానాయుడి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ వివరాలు



అమరావతి: ఉమ్మడి రాష్ట్రానికి క్విడ్ ప్రోకో, షెల్ కంపెనీలు, మనీ ల్యాండరింగ్, ఇన్‌సైడ్ ట్రేడింగ్ వంటి పదాలను... వాటి తీరుతెన్నుల్ని పరిచయం చేసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్‌రెడ్డని, వాటి ద్వారా నాడు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేలకోట్లు కొట్టేసింది చాలక, ఈ నాలుగేళ్లలో ప్రజల్ని పీడిస్తూ, రాష్ట్రాన్ని లూటీ చేసి లక్షల కోట్లు సంపాదించాడని నిమ్మల రామానాయుడు వివరించారు. అలాంటి వ్యక్తి ఈ రోజు అవినీతిపై సుభాషితాలు చెప్పడం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం టీడీపీ మాక్ అసెంబ్లీ నిర్వహించింది. ఈ సందర్భంగా 'ఆర్థిక ఉగ్రవాది - ధన పిశాచి' అంశంపై టీడీపీ సభ్యులు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డి అవినీతిని, దోపిడీని స్పష్టంగా ఆధారాలతో సహా టీడీపీ సభ్యులకు, విలేకరులకు టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు వివరించారు.

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి రాజకీయ చరిత్ర మొత్తం తెరిచిన పుస్తకం. అలాంటి వ్యక్తిపై జగన్ తండ్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26 హౌస్ కమిటీలు వేసి ఏమీ తేల్చలేకపోయారు. వాటన్నింటి విచారణలో కడిగిన ముత్యంలా చంద్రబాబు అనాడు బయటపడ్డారు. తరువాత చంద్రబాబు నాయుడు అవినీతి చేశారంటూ జగన్‌రెడ్డి తల్లి విజయమ్మ న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసి, ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవడంతో చివరకు తన పిటిషన్లు తానే వెనక్కు తీసుకుంది. అదీ చంద్రబాబునాయుడి నీతి.. నిజాయితీ...నిబద్ధతలకు నిదర్శనాలని నిమ్మల స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి వ్యక్తిత్వం అలా ఉంటే, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అవినీతి, దోపిడీ ఎలా మొదలై.. ఎలా కొనసాగి.. నేడు ఎలా పతాక స్థాయికి చేరిందో పవర్ పాయింట్ ప్రజంటేషన్ అందరికీ అర్థమయ్యేలా నిమ్మల వివరించారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జగన్‌రెడ్డి, కుటుంబం అపర కుబేరులుగా ఎదిగినతీరు..

2000 సంవత్సరంలో జగన్‌రెడ్డి, ఆయన తండ్రి రాజశేఖర్‌రెడ్డి మొత్తంగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యారనేది వాస్తవం. అనాడు రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి బంజారా హిల్స్ రోడ్ నెం-2 లో తమకున్న 2075 గజాల స్థలంలోని ఇల్లు అమ్ముకోవడానికి అనుమతివ్వాలని 2000 సంవత్సరంలో నాటి ప్రభుత్వాన్ని కోరారు. అప్పుడు అంత దీన స్థితిలో ఉన్న ఆ కుటుంబం 2004లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ నేటివరకు రూ.3.30 లక్షలకోట్ల ఆస్తులు సంపాదించింది.అంత పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించడం వెనకున్న ప్రధాన కారణం రాజశేఖర్‌రెడ్డి అధికారం.. దానికి తోడైన జగన్‌రెడ్డి అవినీతి దాహమే. 2004ఎన్నికల అఫిడవిట్లో తన ఆస్తి ఒకకోటి 65లక్షలని స్వయంగా జగన్ చెప్పారు. అలానే అదే సంవత్సరంలో రాజశేఖర్‌రెడ్డి తన ఆస్తులు రూ.1.74 కోట్లని ఆదాయపు పన్ను శాఖకు తెలియచేశారు. 2000 సంవత్సరంలో ఇల్లు అమ్ముకుంటామన్న కుటుంబం..2004 నుంచి నేటివరకు రూ.3.30 లక్షలకోట్ల ఆస్తులు సంపాదించడంలోని లోగుట్టు ప్రజలందరికీ తెలుసు.

వైఎస్ కుటుంబం 2004-2009 మధ్యన రూ.లక్షా 3వేల కోట్లు అర్జించినట్లు తేలింది. రూ.43 వేల కోట్ల ఆస్తుల్ని సీబీఐ ఛార్జ్ షీట్ల ద్వారా ఈడీ నిగ్గుతేల్చింది. ఇంకా విచారణలో తేల్చాల్సింది రూ.60,000కోట్లుగా ఉంది. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది అన్న టెలికామ్ కంపెనీ ట్యాగ్‌లైన్ జగన్‌రెడ్డికి బాగా సూటైంది. తండ్రి అధికారంతో లక్షా 3 వేలకోట్లు లూటీ చేసిన జగన్ రెడ్డి, 2019-23 మధ్యన కేవలం నాలుగేళ్లలోనే రూ.2 లక్షల 27,500 కోట్లు కాజేశాడు. మొత్తం కలిపి రూ.3లక్షల 30 వేల 500కోట్ల ప్రజాసంపదను జగన్ దిగమింగాడు. 2004-09లో మార్కెట్ విలువ ప్రకారం లెక్కలేసిన జగన్ కుటుంబం ఆస్తి లక్షా 3వేల కోట్లు... నేడు లక్షల కోట్లతో సమానం. తన బతుకంతా అవినీతిలో.. ప్రజాసంపద లూటీ చేయటమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి.. ఏనాడూ ఏ తప్పుచేయని చంద్రబాబుని అవినీతిపరుడు అంటుంటే ప్రజలు ఏమిటీ వైపరీత్యమనినోళ్లు వెళ్లబెడుతున్నారని నిమ్మల అన్నారు.

## అవినీతిలోనే కాదు... నేరచరిత్రలోనూ జగన్ దే అగ్రస్థానం..

తనపై 38 క్రిమినల్ కేసులున్నాయని స్వయంగా జగన్ రెడ్డే 2019లో వేసిన తన ఎన్నికల అఫిడవిట్లో చెప్పాడు. ఆ కేసుల నిమిత్తం 54డిశ్చార్జ్ పిటిషన్లు వేశాడు. సదరు కేసుల్లో ఇప్పటివరకు న్యాయస్థానాల నుంచి ఆయన తెచ్చుకున్న స్టేలు 158. ఇక జగన్‌రెడ్డిపై నమోదైన ఐపీసీ సెక్షన్ల జాబితా కొండవీటి చాంతాడునే మించిపోతుంది. ఇండియన్ పీనల్ కోడ్‌లో ఎన్ని సెక్షన్లు ఉన్నాయో... అన్నీ ఆయనపై ఉన్నాయి. మొన్ననే ఆయన తన పార్టీ శ్రేణులతో కలిసి పదవ బెయిల్ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. న్యాయస్థానాల కళ్లుగప్పి పదేళ్లుగా బెయిల్‌పై ఉంటున్న వ్యక్తి జగన్ రెడ్డి దేశ నేరచరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడని చెప్పక తప్పదని నిమ్మల ఎద్దేవా చేశారు.

## జగన్ రెడ్డి నేరచరిత్ర.. క్రిమినల్ మనస్తత్వంపై ప్రముఖులు.. న్యాయస్థానాలు చేసిన వ్యాఖ్యలు

జగన్‌రెడ్డి నేరచరిత్ర.. క్రిమినల్ మనస్తత్వంపై వేరువేరు సందర్భాల్లో పలువురు ప్రముఖులు చేసిక వ్యాఖ్యలను ఈ సందర్భంగా నిమ్మల ఉటంకించారు. ఇంత తక్కువ సమయంలో రూ.43వేల కోట్లు ఎలా సంపాదించారు : సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ అల్తాఫ్

జగన్ లాంటి ఆర్థిక నేరస్తులను శిక్షించకపోతే మొత్తం సమాజమే నష్టపోతుంది. టెర్రరిస్టుల కంటే ఆర్థిక ఉగ్రవాదులు దేశానికి అత్యంత ప్రమాదకరం: సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సదాశివమ్

జగన్ విదేశీ పెట్టుబడిదారుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బకొట్టారు: మోహన్ దాస్‌పాయ్,ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్. ఇలా చెప్పుకుంటూపోతే ఈ వ్యాఖ్యలు... అభిప్రాయాలుకూడా చాలానే ఉన్నాయని నిమ్మల అన్నారు.

## అవినీతి పుట్టలు.. ఛార్జ్ షీట్ల కట్టలు

జగన్‌రెడ్డికి చెందిన రూ.43వేల కోట్లు ఈడీ జప్తు చేసినప్పుడు, దానికి సంబంధించి సీబీఐ ఆయనపై 11 ఛార్జ్ షీట్లు నమోదుచేసింది. ఆ ఛార్జ్‌షీట్లు అన్నింటిలోనూ జగన్ ఏ1గా ఉన్నాడు. అవన్నీ పరిశీలిస్తే ఆయన అవినీతి పుట్టలు.. వాటిలో నుంచి బయ టికొచ్చిన వేలకోట్ల కట్టల పాములు కనిపిస్తాయి.

**ఛార్జ్ షీట్-1:** (సీసీ 8/2012, 31.03.2012) మహబూబ్ నగర్‌జిల్లా జడ్చర్లలో, హెటిరో అరబిందో సంస్థలకు 250ఎకరాల కేటాయింపుకు సంబంధించింది. ఆ వ్యవహారంలో జగన్‌రెడ్డి సంస్థ అయిన జగతి పబ్లికేషన్స్‌లోకి రూ.29.50కోట్లు వచ్చాయి.

**ఛార్జ్ షీట్-2:** (సీసీ 9/2012, 23.04.2012) పోలేపల్లి సెజ్‌లో అరబిందో, హెటిరో కంపెనీలకు 60 ఎకరాలు కేటాయించడం. దానివల్ల జగన్ కంపెనీలకు రూ.30.66 కోట్ల పెట్టుబడి రావడం.

**ఛార్జ్ షీట్-3:**(సీసీ 10/2012,07.05.2012) విశాఖలో రాంకీ సంస్థకు అక్రమంగా భూముల కేటాయించడం. గ్రీన్ బెల్ట్ కుదింపుతో రాంకీకి రూ.74.133 కోట్ల మేర లబ్ధి చేకూర్చడం. జగతి పబ్లికేషన్స్‌లోకి 99.9కోట్ల పెట్టుబడులు రావడం.

**ఛార్జ్ షీట్-4:** (సీసీ 14/2012, 13.08.2012) వాన్‌పిక్ సంస్థకు 4వేల ఎకరాలు కేటాయిస్తూ తీసుకున్న కేబినెట్ నిర్ణయానికి విరుద్ధంగా 28వేల ఎకరాలు కేటాయించడంపై. నిమ్మగడ్డ ప్రసాద్ ద్వారా జగన్ సంస్థల్లోకి భారీ మొత్తంలో 854.40 కోట్ల పెట్టుబడులురావడం. అసలైన క్విడ్ ప్రోకోకు సిసలైన నిదర్శనం ఈ వ్యవహారమే.

**ఛార్జ్ షీట్-5:** (దాల్మియా సిమెంట్స్, 08.04.2013) కడపజిల్లాలో దాల్మియా సిమెంట్స్ సంస్థకు 1005 ఎకరాల సున్నపురాయి గనుల కేటాయింపు. దానికి ప్రతిగా జగన్ కంపెనీల షేర్లను కొనుగోలు చేయడం. రూ.10విలువైన షేరుని రూ.1440కి దాల్మియా సంస్థ కొనుగోలు చేసింది. తద్వారా ఆ సంస్థ జగన్ కంపెనీల్లో రూ.205కోట్ల పెట్టుబడులు అక్రమంగా పెట్టింది.

**ఛార్జ్ షీట్-6:** (ఇండియా సిమెంట్స్, 10.09.2013) రంగారెడ్డి జిల్లాలో కాగ్నా నది నుంచి ఇండియా సిమెంట్స్ సంస్థకు 10లక్షల గ్యాలన్ల అక్రమ నీటి కేటాయింపులు. దానికి ఫలితంగా ఇండియాసిమెంట్స్ జగన్ సంస్థ అయిన భారతిసిమెంట్స్ షేర్లు కొనుగోలు చేయడం.

**ఛార్జ్ షీట్-7:** (భారతి సిమెంట్స్, 10.09.2013) కడపజిల్లా కమలాపురం, ఎర్రగుంట్ల మండలాల్లో 2037 ఎకరాల సున్నపురాయి గనుల్ని భారతి సిమెంట్స్ సంస్థకు కేటాయించడం.

**ఛార్జ్ షీట్-8:** (భారతి సిమెంట్స్, 10.09.2013) బంజారాహిల్స్‌లోని పయనీర్ హెూటల్స్ నిర్మాణానికి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం. అనంతపురం జిల్లాలో పెన్నా సిమెంట్స్‌కు 231 ఎకరాలు కేటాయించడం, కర్నూలులో 821 ఎకరాల మైనింగ్ లీజుల అనుమతులు అక్రమంగా పునరుద్ధరించడం. ఈ వ్యవహారంలో భారతి సిమెంట్స్ ద్వారా జగన్ కంపెనీల్లోకి రూ.68కోట్ల పెట్టుబడులు రావడం.

**ఛార్జ్ షీట్-9:** (ఇందూ గ్రూప్, 17.09.2013) శంషాబాద్‌లో 250 ఎకరాల విలువైన భూమిని ఇందూ టెక్ జోన్ సంస్థకు కేటాయించడం. తద్వారా జగన్ కంపెనీల కు రూ.15కోట్ల నిధులు వచ్చాయని.

**ఛార్జ్ షీట్-10:** (ఇందూ గ్రూప్,17.09.2013) ఇందూ గ్రూప్‌కు హౌసింగ్ స్కీములు కేటాయించి, తమ కంపెనీల్లోకి పెట్టుబడులు రాబట్టడం.తద్వారా జగన్ కంపెనీల్లోకి రూ.70కోట్ల పెట్టుబడి రావడంపై.

**ఛార్జ్ షీట్-11:** (ఇందూ గ్రూప్ 09.09.2014) అనంతపురం జిల్లాలో 8844ఎకరాల భూమి నాలెడ్జ్‌హబ్‌కు అక్రమంగా కేటాయించడం. ఆభూమిని తాకట్టు పెట్టి ఇందూసంస్థ బ్యాంకుల్లో రూ.790కోట్ల రుణం తీసుకోవడం. ప్రతిఫలంగా జగన్ కంపెనీకి రూ.70కోట్ల పెట్టుబడి అక్రమ మార్గంలో రావడం.

ఈ విధంగా జగన్‌రెడ్డిని ఏ1గా చేర్చి, సీబీఐ వేసిన 11 ఛార్జ్‌షీట్లలో అతని అవినీతి సామ్రాజ్య విస్తరణకు సంబంధించిన వాస్తవాలు ఆధారాలతో సహా వివరంగా చెప్పారు.

## సాక్షి పత్రిక పుట్టుకపై జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడు?

సాక్షి దినపత్రిక జగన్‌రెడ్డి క్విడ్ ప్రోకో నుంచే పుట్టింది. 2006 నవంబర్ 14వ నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ సంపాదించిన ఆస్తి ఈ సాక్షి దినపత్రిక. తొలుత సాక్షి దినపత్రికలో జగన్ పెట్టిన పెట్టుబడి రూ.8లక్షలు. వాస్తవంగా ఆ పత్రిక మొత్తం ఆస్తుల విలువ రూ.4వేలకోట్లు. రూ.10లు విలువచేసే సాక్షి పత్రిక షేర్లను రూ.360కు అమ్మడమే ఆస్తుల విలువ పెరగడం వెనకున్న రహస్యం. సెజ్‌లు... గనులు... భూములు.. కాంట్రాక్టులు తమకు నచ్చిన వారికి కట్టబెట్టి, తద్వారా పొందిన ప్రతిఫలం జగతి పబ్లికేషన్స్ (సాక్షి దినపత్రిక)లోకి పెట్టుబడుల రూపంలో వచ్చింది. ఆవిధంగా రూ.1246కోట్లు జగతిపబ్లికేషన్స్‌లోకి వచ్చాయి. సాక్షి దినపత్రికలోకి అక్రమంగా నిధులు వచ్చాయని ఫెమా చట్టాన్ని ఉల్లంఘించి మారిషస్ నుంచి నిధులు వచ్చాయని సీబీఐ చెప్పిందని నిమ్మల వివరించారు.

## భారతి సిమెంట్స్ బాగోతం

2006 మేలో భారతి సిమెంట్స్ సంస్థఛైర్మన్, ఎండీగా జగన్‌రెడ్డి ఉన్నాడు. రూపాయి కూడా దానిలో తన పెట్టుబడి లేకుండానే ఆయన ఆసంస్థకు యజమానిగా కొనసాగడం విశేషం. దాల్మియా సిమెంట్స్.. ఇండియా సిమెంట్స్...పెన్నా సిమెంట్స్ సంస్థలు భారతి సిమెంట్స్‌లో రూ.100కోట్ల పెట్టుబడిపెట్టాయి. (సిమెంట్ కంపెనీలు మరో సిమెంట్ కంపెనీలో పెట్టుబడులు పెట్టడం దేశంలో ఇక్కడే చూస్తున్నాం) ఆవిధంగా ఇతర మార్గాల్లో కూడా భారతి సిమెంట్స్‌కు పెట్టుబడులు వచ్చాయి. రూ.10ల విలువచేసే భారతి సిమెంట్స్ షేర్లను జగన్ రెడ్డి తన అధికారబలంతో ఒక్కోషేర్ రూ.1440కు విక్రయించడం కొసమెరుపని నిమ్మల అన్నారు.

## గాలి జనార్ధన్ రెడ్డితో కలిసి జగన్‌రెడ్డి సాగించిన దోపిడీ

ఓబుళాపురం గనుల తవ్వకంలో గాలి జనార్ధన్‌రెడ్డి పాత్రధారి అయితే... తెరవెనుక సూత్రధారి జగన్‌రెడ్డి. ఇద్దరు సొంతఅన్నదమ్ముల కంటే ఆప్యాయంగా మెలిగి, లక్షల కోట్ల ఖనిజ సంపదను కొల్లగొట్టారు. జగన్‌రెడ్డి అవినీతికి ఈ దోపిడీ అతిపెద్ద పరాకాష్ట అనే చెప్పాలి. 2006-2009 మధ్యన రూ.5,194కోట్లవిలువైన ఇనుప ఖనిజాన్ని గాలి జనార్ధన్‌రెడ్డితో కలిసి జగన్ దోపిడీ చేశారు. ఈ దోపిడీలో ఎవరివాటా ఎంతనేది కూడా సీబీఐ నిగ్గు తేల్చిందని నిమ్మల చెప్పారు.

## యెడుగూరి సందింటి వారి 'సండూర్ పవర్' బాగోతం

సండూర్ పవర్ సంస్థలో 2001 జూన్ 16న జగన్ రెడ్డి డైరెక్టర్‌గా చేరాడు. 2004లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సండూర్ పవర్ దశతిరిగింది. 2006లో నిమ్మగడ్డ కంపెనీల నుంచి సండూర్ పవర్‌లోకి రూ.140కోట్లు మళ్లించారు.మారిషస్ నుంచి2ఐ క్యాపిటల్ ఫ్యూరి ఎమర్జింగ్‌సంస్థ నుంచి రూ.124కోట్లు సండూర్ పవర్‌లోకి వచ్చాయి.అలానే 2007లో రూ.553 కోట్లు పెట్టుబడి వచ్చింది. ఆ భారీ పెట్టుబడి పెట్టిన 3 కంపెనీలు (జెడ్ఎం ఇన్‌ఫ్రా, నెల్‌కాస్ట్, సిగ్మా సంస్థలు)

- (మిగతా వివరాలు 5లో)

చైతన్యరథం

# జగన్ ఆర్థిక ఉగ్రవాది






(నాల్గవ పేజీ తరువాయి)

తరువాత జగన్‌రెడ్డికి చెందిన కీలాన్ కంపెనీలో విలీనం అయ్యాయి. తనకు కావాల్సిన కార్యం పూర్తయ్యాక జగన్‌రెడ్డి తాను సృష్టించిన షెల్ కంపెనీలను తనలోనే ఐక్యం చేసుకున్నాడన్న మాట. ఇతని అవినీతి తెలివితేటలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఇదే పెద్ద నిదర్శనమని నిమ్మల అన్నారు.

## లేపాక్షి నాలెడ్జ్ హబ్ ముసుగులో జగన్‌రెడ్డి అవినీతి లీలలు

లేపాక్షి నాలెడ్జ్ హబ్ 2008లో ప్రారంభమైంది. 22.12.2008న రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఈసంస్థ ఒప్పందం చేసుకుంది. ఒప్పందంలో భాగంగా 8,844 ఎకరాలు లేపాక్షి సంస్థకు నాటి ప్రభుత్వం కేటాయించింది. ఈ లబ్ధి పొందిన ఇందూసంస్థ అందుకు కృతజ్ఞతగా మిక్కిలి సంతోషంతో జగతి పబ్లికేషన్‌సంస్థలో రూ.70కోట్ల పెట్టుబడి పెట్టింది. (సీబీఐ జగన్‌రెడ్డిపై వేసిన ఛార్జ్‌షీట్-11లో పూర్తి సమాచారం ఉంది) లేపాక్షి సంస్థకు నాటి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 8,844ఎకరాలు కేటాయిస్తే అందులో 4,397 ఎకరాలు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.790కోట్ల రుణం తీసుకుంది.

ఏ ఉద్దేశంతో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేస్తామని భూములు తీసుకున్నారో ఆపనిచేయకపోగా, భూముల్ని తాకట్టు పెట్టేసి తీసుకున్న రుణాన్ని వారి స్వప్రయోజనాలకోసం వినియోగించుకున్నారు. రూ.790కోట్ల రుణంలో రూ.562 కోట్లు వారి అవసరాలకోసం దుర్వినియోగం చేశారని నిమ్మల తెలిపారు.

## సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ పేరుతో రైతుల భూములు స్వాహా

జగన్ రెడ్డి.. ఆయన సతీమణి భారతిరెడ్డి.. తల్లి విజయమ్మలు సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ సంస్థలో డైరెక్టర్లు. ఈ సంస్థను 31.03.1999న ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.3,257కోట్లు. ఈ మొత్తంలో జగన్ రెడ్డి కుటుంబం పెట్టిన పెట్టుబడి కేవలం రూ24 కోట్లు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని దాచేపల్లి మండలంలో రైతుల్ని బెదిరించి సరస్వతి సంస్థకోసం భూములు లాక్కున్నారు. కేవలం కోటి రూపాయల పెట్టుబడితో ప్రారంభమైన సరస్వతి సంస్థ పేరుతో 2002లో కారు కొనుగోలు చేయడానికి బ్యాంకులో రూ.5లక్షల రుణంతీసుకున్నారు. అలాంటి సంస్థ ఎవరి భాగస్వామ్యం లేకుండానే 2010నాటికి రూ.3,257కోట్ల పెట్టుబడితో ఫ్యాక్టరీ పెడతామనే స్థాయికి వచ్చింది. రైతుల్ని బెదిరించి అఖరికి గ్రామాలపై బాంబులేసి, ఇళ్లు నేల మట్టం చేసి తమకు నచ్చిన ధర చెల్లించి, రైతుల భూములు లాక్కున్నారు. ఆ భూములతో పాటు కాజేసిన 1500 ఎకరాల ప్రభుత్వ భూమి తమ స్వాధీనంలో ఉన్నా లేదని హైకోర్టుకు తప్పుడు సమాచారమిచ్చారు. అనాడే హైకోర్టుకు తప్పుడు సమాచా రమిచ్చిన వ్యక్తి నేడు ప్రజలకు నిజాలు చెబుతాడా అని నిమ్మల ప్రశ్నించారు.

## 2019-23 మధ్యన జగన్ రెడ్డి కుటుంబం అడ్డగోలుగా సాగించిన అవినీతి..దోపిడీ

తండ్రి అధికారంతో వేలకోట్లు కొట్టేసిన అవినీతి అనకొండ.. తానే అధికారంలోకి వస్తే ఊరుకుంటుందా? తన అవినీతి, దోపిడీ కోరల్ని రాష్ట్రంపై చాపి, ప్రజల, ప్రభుత్వ ఆస్తుల్ని అప్పనంగా మింగేసింది. ప్రజల ఆస్తులు.. ప్రభుత్వ భూములు... ప్రకృతి వనరులు ఇలా కనిపించిన దానినల్లా స్వాహా చేసింది.

ల్యాండ్(భూముల) మాఫియాతో రూ.40వేల కోట్లు... లిక్కర్ (మద్యం) మాఫియాతో రూ.41వేల కోట్లు... మైనింగ్ మాఫియాతో రూ. 35వేల కోట్లు.. ఇసుక దోపిడీతో రూ.40వేల కోట్లు.... ఎర్రచందనం మాఫియాతో రూ.25వేల కోట్లు.. లేపాక్షి, కూకట్‌పల్లి భూకుంభకోణంతో రూ.15వేల కోట్లు... విద్యుత్ కొనుగోళ్ల కమీషన్లతో రూ.12వేల కోట్లు...సిలికా, బీచ్ శాండ్ దోపిడీతో రూ.10వేల కోట్లు... భారతి సిమెంట్స్ చేసిన దోపిడీ రూ.12వేలకోట్లు... సాగునీటి ప్రాజెక్టుల కమీషన్ల రూపంలో రూ.2,500 కోట్లు... పోర్టుల్లో అవినీతి ద్వారా రూ.4వేల కోట్లు... ప్రభుత్వం ద్వారా జరిగిన కొనుగోళ్లలో(అంబులెన్సులు.. చెత్తసేకరణ... బియ్యం వాహనాలు... మందుల కొనుగోళ్లు) రూ.10 వేల కోట్లు..గంజాయి, డ్రగ్స్ వాటాల ద్వారా రూ.10 వేల కోట్లు... గుజరాత్ సంస్థ అమూల్ ద్వారా కొట్టేసిన కమీషన్ రూ.1000 కోట్లు. ఈ విధంగా నాలుగేళ్లలో జగన్ రెడ్డికి వచ్చిన సొమ్ము రూ.2,27,500కోట్లు. ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని ఉపయోగించి జగన్ సాగించిన దోపిడీ మొత్తం కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందని నిమ్మల అన్నారు.

## రూ.40వేల కోట్ల జగన్ రెడ్డి ఇసుక దోపిడీతో రాష్ట్రవ్యాప్తంగా మాయమైన ఇసుక

ఏడాదికి కేవలం 2కోట్ల టన్నుల ఇసుక తవ్వకాలకు మాత్రమే అనుమతులు ఉంటే, అధికారికంగా 110, అనధికారికంగా 500కు పైగా రీచ్‌లలో వైసీపీ నేతలు, జగన్‌రెడ్డితాబేదార్లు భారీయంత్రాలతో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇసుకరీచ్ లనుంచి దాదాపు 40కోట్ల టన్నులకు పైగా ఇసుకను అమ్మేసి రూ.40వేల కోట్లు జగన్‌రెడ్డి దోచేశాడు. పేదల కడుపుకొట్టి రూ.40వేల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి వారి జేగ్యాంగ్ ను ఏం చేయాలో ప్రజలే నిర్ణయించుకోవాలి. ఇసుక దోపిడీ కోసం జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 5జోన్లుగా విభజించి ఒక్కో జోన్‌ను తనకు నమ్మిన బంట్లు అయిన ఒక్కొక్క రికి అప్పగించాడు. జోన్ల ఇన్‌ఛార్జులుగా సజ్జల రామకృష్ణారెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,వై.వీ.సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి ఉన్నారు. ఈవిధంగా నాలుగేళ్లలో తానుసాగించిన ఇసుకదోపిడీపై జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని నిమ్మల డిమాండ్ చేశారు.

## ప్రజలకు చీకట్లు.. జగన్‌కు వేలకోట్లు.. అంతిమంగా అధోగతిపాలైన రాష్ట్ర విద్యుత్ రంగం

నాలుగేళ్లలో జగన్ రెడ్డి 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ట్రూఅప్ ఛార్జీలు.. సర్వీస్ ఛార్జీలు అంటూ వివిధ సాకులతో ప్రజల నడ్డి విరుస్తున్నాడు. టీడీపీ హయాంలో రూ.60 వేలు ఉండే ట్రాన్స్‌ఫారమ్ ధర నేడు జగన్ రెడ్డి హయాంలో రూ.లక్షా 30వేలు అయ్యింది. హైదరాబాద్ లోని హిందుజా సంస్థకు చెందిన 11 ఎకరాల భూమిని కొట్టేసిన జగన్ రెడ్డి అందుకు ప్రతిఫలంగా ఆ సంస్థకు రూ.1000 కోట్ల విద్యుత్ సంస్థల నిధులు ధారాధత్తం చేశాడు. వ్యవసాయ మోటార్లకు బిగించే స్మార్ట్ మీటర్ విలువ రూ.15వేలు అయితే, జగన్ రెడ్డి తన కమీషన్ల కోసం దాని ధరను రూ.36వేలుగా నిర్ణయించాడు. మార్కెట్లో లభించే ధర కాదని, కేవలం కమీషన్ల కోసం తన బినామీ కంపెనీల నుంచి నాసిరకం మీటర్లు కొనడానికి సిద్ధమయ్యాడు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా రైతుల మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని తెగేసి చెబితే, కేవలం అప్పులు తెచ్చుకోవడం కోసం మీటర్లు పెట్టడానికి జగన్ సిద్ధమయ్యాడు. జగన్ రెడ్డి బినామీ కంపెనీల పరికరాల వినియోగం వల్లే తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని స్వయంగా విద్యుత్ అధికారులే చెబుతున్నారు. ప్రభుత్వం తరుపున విద్యుత్ ఉత్పత్తి చేసి, తక్కువ ధరకు విద్యుత్ అందించే సంస్థల్ని కాదని, కేవలం కమీషన్ల కోసమే జగన్ రెడ్డి తన బినామీలకు చెందిన సంస్థల నుంచి అధికధరకు విద్యుత్ కొంటున్నాడు. ఈ విధమైన నిర్వాకాలతో జగన్ రెడ్డికి వేల కోట్ల లబ్ధి కలిగితే... ప్రజలకు చిమ్మచీకట్లు మిగిలాయని నిమ్మల విమర్శించారు.

## మద్యపాన నిషేధం ముసుగులో దోచుకుంటున్న జగన్ రెడ్డి

అధికారంలోకి రావడానికి మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని, ఫైవ్ స్టార్ హెూటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తానని 2019 ఎన్నికలకు ముందు జగన్ ప్రగల్భాలు పలికాడు. ఆయనకు వంతపాడిన కొందరు వైసీపీ మహిళా నేతలు నిస్సిగ్గుగా మద్యాన్ని రాష్ట్రంలో పూర్తిగా నిషేధించాకే మా నాయకుడు మరలా ప్రజల్ని ఓట్లు అడుగుతాడు అని ఊదరగొట్టారు. ఆనాడు అలాచెప్పిన జగన్ రెడ్డి...నేడు ఆ మద్యం అమ్మకాలతో వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడిపే దుస్థితిలో ఉన్నాడు. దీనికి తోడు కల్తీ మద్యాన్ని అధిక ధరకు విక్రయిస్తూ మద్యానికి అలవాటుపడిన వారి జీవితాలతో చెలగాటమాడుతూ, లక్షలాది మహిళల తాళిబొట్లు తెంచుతున్నాడు. తన పార్టీ వాళ్లకు చెందిన మద్యం తయారీ కంపెనీల నాసిరకం మద్యం అమ్ముతూ నాలుగేళ్లలో రూ.40 వేలకోట్లు కొట్టేశాడు. మద్యం దుకాణాల్లో నగదు చెల్లింపులు జరపడం కూడా జగన్ రెడ్డి దోపిడీలో భాగమే. ఆన్ లైన్ చెల్లింపుల ద్వారా వచ్చే సొమ్ము మొత్తం ప్రభుత్వ ఖజానాకు పోతుందని తెలిసే.. జగన్ రెడ్డి నగదు చెల్లింపులు పెట్టాడు. ఒక్కో మద్యం దుకాణానికి రోజుకి రూ.లక్షవస్తే దానిలో రూ.30వేలు ప్రభుత్వ ఖజానాకి జమచేస్తూ.. రూ.70 వేలు తన తాడేపల్లి ప్యాలెస్ కు తరలిస్తున్నాడు. నాలుగేళ్లలో రూ.1,22,000 కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే, ప్రభుత్వ లెక్కల్లో చూపింది మాత్రం రూ.94వేల కోట్లే. మిగిలిన సొమ్ము రూ.28వేల కోట్లు జగన్ రెడ్డి ఖజానాకే చేరింది. నాసిరకం మద్యం అధికధరకు అమ్ముతూ, డిస్టిలరీలు మద్యం రవాణా అంతా తన పార్టీ వారి ద్వారానే నిర్వహిస్తూ అదనంగా రూ.13,500కోట్లు కొట్టేశాడు. అఖరికి మద్యం అమ్మకాల కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేసి, దాని పరిధిలోకి అమ్మఒడి, సామాజిక పింఛన్లను చేర్చాడు. మద్యం అమ్మకాలతో వచ్చే సొమ్మునే అయా పథకాల కింద చెల్లిస్తున్నాడు. అంతటితో ఆగకుండా మద్యంపై వచ్చే ఆదాయాన్ని ఏకంగా 15 ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.25వేలకోట్లు అప్పు తెచ్చాడు. ఇదీ ఈ ముఖ్యమంత్రి 'మద్య'వర్తిగా మారి రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిన వైనం. ఇలాంటి వ్యక్తికి మహిళల భద్రత, వారి సంక్షేమంపై మాట్లాడే అర్హత ఉందా అని నిమ్మల ప్రశ్నించారు.

## భూ బకాసురుడి భూ మాఫియా

విశాఖపట్నం సహా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో రూ.40వేల కోట్ల విలువైన భూముల దోపిడీ జరిగింది. పేదలకు ఇళ్లపట్టాల పేరుతో ఎందుకూ పనికిరాని సెంటు పట్టాలు ఇచ్చి రూ.7వేల కోట్ల దోపిడీ. 22ఏ పేరుతో జరిగిన అక్రమాలు... అసైన్డ్ భూముల అన్యాక్రాంతం.. విలువైన ప్రభుత్వ భూముల్ని తక్కువ ధరకు లీజులకు ఇవ్వడంద్వారా దోచేసింది కానీ కలిపితే నాలుగేళ్లలో భూమాఫియా ద్వారా జగన్‌రెడ్డి మింగేసింది రూ.40వేల కోట్లు. విశాఖపట్నంలో ప్రభుత్వ ఆస్తి అయిన కలెక్టరేట్ భవనం తాకట్టు పెట్టడం.. విజయవాడలో బీపార్క్ తాకట్టు.. గుంటూరులో రైతు బజార్లు, వాటి పరిధిలోని భూముల్ని తాకట్టు పెట్టడం..వైసీపీ వాళ్లకు నామమాత్రపు ధరకు లీజుకివ్వడం చేశారని నిమ్మల తెలిపారు.

## జగన్‌రెడ్డి మైనింగ్ మాఫియా

మైనింగ్‌మాఫియాలో దేశంలో జగన్‌రెడ్డిని మించిన వారు లేరు.బమిడికలొద్దిలో 121హెక్టార్లలో రూ.15 వేలకోట్ల విలువైన ఖనిజసంపద దోపిడీ. రూ.12వేల కోట్ల విలువైన బీచ్‌శాండ్ దోపిడీ. భీముని పట్నంలో 90హెక్టార్లలో, మచిలీపట్నంలో 1970 హెక్టార్లలో బీచ్ శాండ్ దోపిడీతో రూ.12వేలకోట్లు కాజేశాడు. కొండలు, గుట్టల తవ్వకాలతో రూ.20వేల కోట్లు. రుషికొండను ఎలా బోడిగుండుగా మార్చాడో చూశామని నిమ్మల అన్నారు.

## తన అవినీతి పత్రిక సాక్షికి మేలు చేయడానికి ప్రజల సొమ్ము దోచిపెట్టిన వైనం

గ్రామ,వార్డు సచివాలయాల్లో సాక్షి పత్రిక మాత్రమే చదవాలంటూ దాన్ని మాత్రమే అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల సొమ్ముని ఆ పత్రికకు కట్టబెట్టి... కలిగించిన లబ్ధి రూ.300కోట్లు. ఆ పత్రికకు మాత్రమే ప్రభుత్వ ప్రకటనలు ఇప్పించడం ద్వారా రూ.500 కోట్లు దోచిపెట్టాడు. సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు కిందిస్థాయిలో ఉండే సాక్షి సంస్థ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందిగా నియమించి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని నిమ్మల ఆరోపించారు.

తండ్రి అధికారంతో 2004-2009 మధ్యన జగన్ రెడ్డి సాగించిన అవినీతి ఒకెత్తు అయితే, ఈ నాలుగేళ్లలో 2019-2023 మధ్య విచ్చలవిడిగా పాల్పడిన దోపిడీ మరో ఎత్తు. చాప్టర్-1లో రూ.లక్షా 3వేల కోట్లు.. చాప్టర్-2లో రూ.2,27,500కోట్లు కాజేసిన జగన్ రెడ్డి.. అవినీతి గురించి ఉపన్యాసాలు ఇవ్వడం.. ప్రజల్ని నమ్మించే ప్రయత్నంచేయడం నిజంగా యావత్ దేశమే సిగ్గుపడాల్సిన విషయం. తాను సచ్చీలుడు... చంద్రబాబు అవినీతిపరుడని జగన్ చేస్తున్న ప్రచారం మొత్తం ఈర్ష్యాద్వేషాలతో చేస్తున్నదే. తాను 16 నెలలు జైల్లో ఉండి వచ్చాడు కాబట్టి.. తనను, తన అవినీతి, దోపిడీని ప్రశ్నిస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్న చంద్రబాబు కూడా జైల్లో ఉండాలన్న కుట్రతో, దుర్మార్గంతోనే జగన్‌రెడ్డి ఏ తప్పూ చేయని చంద్రబాబుని అన్యాయంగా కటకటాల పాలుచేశాడు. ఈ అంశాలు పరిశీలించాక అయినా జగన్ రెడ్డి తాను చేసింది ఎంత పెద్ద తప్పో తెలుసుకొని చంద్రబాబుని తక్షణమే విడుదల చేయించి ఆయనకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని టీడీఎల్పీ డిమాండ్ చేస్తోంది. ఇలాంటి అవినీతిపరుడు ముఖ్య మంత్రులు అయితే నీతిమంతులు జైళ్లపాలవుతారనే వాస్తవాన్ని ప్రజలంతా గ్రహించాలని రామానాయుడు సూచించారు.

# తొలి నుంచీ మహిళలకు కొండంత అండగా టీడీపీ!

- ఎన్టీఆర్, చంద్రన్నతోనే మహిళా సాధికారత
- వైసీపీ దుర్మార్గ పాలనలో భద్రత కరువై బిక్కుబిక్కుమంటున్న మహిళలు
- నాసిరకం మద్యంతో వారి మాంగల్యాలు తెంచుతున్న జగన్‌రెడ్డి

దశాబ్దాల కల నెరవేరింది. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించేలా మహిళా బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలపడం అభినందనీయం. మొదట్నుంచీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మద్దతిస్తోంది. 2016, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ అసెంబ్లీలో తొలిసారిగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై తీర్మానం చేశారు. పార్టీ ఆవిర్భావ సమయంలో మహిళలను తెలుగింటి ఆడపడుచులుగా సంభోధించి అన్న ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే రాజకీయాల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. మగవారితో సమానంగా ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారు. తెలుగునాట మహిళలకు ఆస్తిలో సగం హక్కు పద్మావతీ మహిళా యూనివర్సిటీ ఏర్పాటు, ఎన్నికల్లో రిజర్వేషన్లు అంటూ స్త్రీ అభ్యున్నతికి ప్రగతి బాట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఈ రోజున తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తోన్న ప్రగతి పథానికి తెలుగుదేశం ప్రభుత్వం వేసిన పునాదులే సాక్ష్యం అని చెప్పడానికి గర్వంగా ఉంది. మహిళాభ్యుదయానికి పాటుపడిన సామాజిక సంస్కర్త ఎన్టీఆర్. మహిళా చైతన్యానికి, అభ్యున్నతికీ అన్న ఎన్టీఆర్ చేసిన కృషి అనిర్వచనీయమని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రిని చేయడంలో మహిళల పాత్ర అంతా ఇంతా కాదు.అందుకే అధికారంలోకి రాగానే వారి ఋణం తీర్చుకున్నారు ఎన్టీఆర్.

ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు.. మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాలు, కళాశాలల్లో యువతులకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. మహిళలు వారి సమస్యలను వారే చర్చించుకొని పరిష్కరించే విధంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో మహిళా పార్లమెంటు సదస్సును అంగరంగ వైభవంగా నిర్వహించి యావత్ దేశం దృష్టినీ ఆకర్షించారు. మహిళల పేరిట ఇళ్ల స్థలాలు, పట్టాలు, రుణాలిచ్చారు. మహిళా పోలీసు స్టేషన్‌లు, ఫ్యామిలీ కోర్టులు, మహిళా కోర్టులు తెలుగుదేశం హయాంలో ఏర్పాటు చేసినవే. ఒక దళిత మహిళను అసెంబ్లీ స్పీకర్‌గా నియమించడం ద్వారా పాలనా విధానాల్లో ప్రతిభకే ప్రాధాన్యత ఇస్తానని చంద్రబాబు నిరూపించారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేలా డ్వాక్రా సంఘాలను నెలకొల్పి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఇళ్లలో ఉండే మహిళల్ని రోడ్డెక్కిస్తారా అంటూ ఎన్ని విమర్శలు చేసినా, ఎంత మంది కుల, మత ఛాందస వాదులు వ్యతిరేకించినా.. మహిళలు సొంత కాళ్లపై నిలబడినపుడే అసలైన స్వాతంత్ర్యం అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కుటుంబం బాగుండాలంటే ఆ ఇంట్లోని స్త్రీ ఆర్థికంగా,రాజకీయంగా, విద్యాపరంగా పురోగతి చెందాల్సిందేనన్నారు. రెండున్నర దశాబ్దాల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభించబడిన డ్వాక్రా స్వయం సహాయక సంఘాలు.. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో మహోన్నతమైన ఆర్థిక, మానవ శక్తిగా విరాజిల్లుతున్నాయి. చంద్రన్న మంత్రిగా ఉన్న సమయంలో ఇంటింటికీ పాడిపశువుల్ని తన నియోజకవర్గంలో అందించారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేశారు.

ఆడపిల్లలు చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే లక్ష్యంతో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఎన్టీఆర్ నెలకొల్పితే..రాష్ట్ర మహిళా కమిషన్ ఏర్పాటు ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. లింగవివక్ష లేని సామాజిక న్యాయం జరగాలని 1997వ సంవత్సరాన్ని చంద్రబాబు మహిళాభివృద్ధి ప్రత్యేక సంవత్సరంగా పేర్కొని అనేక కార్యక్రమాలు చేపట్టారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో అభివృద్ధి కోసం చేసే ఖర్చు లో మూడోవంతు మహిళల కోసం వినియోగించాలనే నిబంధన తెచ్చారంటే మహిళాభ్యున్నతి పట్ల చంద్రబాబు చిత్తశుద్ధి ఎంతో అర్థం చేసుకోవచ్చు. తన చిన్నతనంలో తల్లి కట్టెల పొయ్యిపై వంట చేస్తూ ఎంత ఇబ్బంది పడిందో కళ్లారా చూసిన చంద్రబాబు.. ఆ కష్టం మరో తల్లికి రాకుడదనుకున్నారు. ఆ ఆలోచన నుంచి పుట్టిందే దీపం పథకం. 65 లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఇప్పించి పేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. మన దేశంలో పేదరికంలో బతుకీడుస్తున్న ఎందరో మహిళలు సరైన పోషకాహారం తీసుకోవడం లేదు. సరైన సమయాల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకుకోవడం లేదు. ఈ ప్రభావం వారి పిల్లలపై పడుతోంది. ఇలాంటి బాధలు ఆంధ్రప్రదేశ్ మహిళా లోకానికి రాకూడదని చంద్రబాబు సంకల్పించారు. అందులో భాగంగానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గర్భిణులు, బిడ్డలకు పాలు ఇచ్చే తల్లులకు 'బాలామృతం' పథకం పేరుతో పోషకాహారాన్ని అందించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు 'గోరుముద్దలు' పథకాన్ని అమలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్ వాడీల జీతాలను రూ. 10,500కు పెంచారు. రాష్ట్రంలో గర్భిణులకు 'అన్న అమృత హస్తం' పథకం కింద రోజుకు ఒక పూట పౌష్టికాహారంతో కూడిన పూర్తి భోజనం అందించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల శాతాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. గిరిపుత్రిక కళ్యాణ పథకం, దుల్హన్ పేరుతో గిరిజన, మైనారిటీ వధువుల వివాహ సమయంలో ప్రభుత్వం తరఫున ఆర్థిక చేయూత అందించారు. పెండ్లి కానుక, అన్న సంజీవని జెనరిక్ మెడికల్ స్టోర్స్ పేరిట నెలకొల్పిన జెనరిక్ మందుల దుకాణాల నిర్వహణ బాధ్యతను డ్వాక్రా మహిళలకే ఇచ్చిన చంద్రబాబు వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. అన్న క్యాంటీన్లు, ఇసుక రీచ్‌లను డ్వాక్రా మహిళలకు అప్పగించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని పాఠశాల విద్యను అభ్యసించే బాలికలకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు. సామూహిక శీమంతాలు, అన్నప్రాసన, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు, కిశోర్ బాలికా సంరక్షణ పథకం, గృహిణి, రోషిణి, ముస్లిం మహిళల కోసం డ్వామ్వా పథకాలను చంద్రబాబు విజయవంతంగా అమలు చేశారు. ఐటీ రంగానికి పెద్దపీట వేయడమే కాకుండా ఉద్యోగ కల్పనలో పురుషులతో సమానంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే మహిళలకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహకాలు అందిస్తూ స్వశక్తితో ఎదిగేలా సహాయసహకారాలు అందించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమగ్ర అభివృద్ధి పథకం కింద నిరుపేద ఎస్సీ,ఎస్టీ కుటుంబాల మహిళలకు చేయూత అందించారు. పాఠశాలల్లో పారిశుధ్యం మెరుగుపరిచే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించారు.

మహిళల భద్రత విషయంలోనూ చంద్రబాబు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. వినూత్న కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వరకట్నం, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా తదితర నేరాలకు అడ్డుకట్ట వేశారు. ఆటోలు, క్యాబ్‌లకు జీపీఎస్ వ్యవస్థ తప్పని సరి చేశారు. వేధింపులు, ఈవ్ టీజింగ్ నిరోధానికి షీ టీంలను బలోపేతం చేశారు. మహిళా పోలీస్ సిబ్బందిని పెద్ద సంఖ్యలో నియమించారు. మహిళల రక్షణ కోసం 15 నిమిషాల్లో స్పందించేలా అభయం యాప్‌ను విస్తృత పరిచారు. మహిళల భద్రతకు ఫోర్త్ లయన్ యాప్ తెచ్చారు. కానీ నేడు వైసీపీ పాలనలో మహిళలకు భద్రత కరువైంది. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో మహిళలు బిక్కుబిక్కుమంటూ బతకాల్సి వస్తోంది. మహిళలపై జరుగుతున్న నేరాల్లో దేశంలోనే ఏపీ ముందు వరుసలో ఉంది. ఏకంగా ముఖ్యమంత్రి నివాస ప్రాంతం డ్రగ్స్ కేంద్రంగా తయారైంది. సీఎం ఇంటి పక్కనే ఎస్సీ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగి మూడేళ్లయినా ఇంతవరకూ నిందితుడు వెంకటరెడ్డిని పట్టుకోలేదు. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ అసమర్థ చర్యలతో 30 వేలకు పైగా మహిళలు, చిన్నారులు అదృశ్యమవడం ఆందోళన కలిగిస్తోంది.

2024 ఎన్నికల్లో విజయం సాధించి మహిళా సంక్షేమానికి ఏం చేయబోతున్నది చెబుతూ భవిష్యత్‌కు భరోసా పేరుతో ఇప్పటికే చంద్రబాబు తొలిదశ మేనిఫెస్టో ప్రకటించారు. మహిళల కోసం "మహాశక్తి" కార్యక్రమాన్ని తీసుకురావడం దేశ చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయం. తల్లి పేరు ముందు పెట్టుకుని పాలించిన గౌతమీపుత్ర శాతకర్ణి స్ఫూర్తిగా 'తల్లికి వందనం' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి బిడ్డకూ ఏడాదికి రూ. రూ. 15,000, "ఆడబిడ్డ నిధి" కింద నెలకు రూ.1,500 చొప్పున 18ఏళ్లు నుండి 59 ఏళ్ల వయస్సున్న మహిళలకు నేరుగా వారి ఖాతాలోకి జమ చేయాలనే నిర్ణయించారు. "దీపం" పథకం కింద అర్హత ఉన్న ప్రతి మహిళకు ఏడాదికి 3 సిలిండర్లు ,"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారు. ఒకప్పుడు ఇంటికీ, వంటికే పరిమితమైన మహిళ నేడు ఆర్థిక వెలుగులు జిమ్ముతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకభూమిక పోషిస్తోంది. మహిళా సంక్షేమం, మహిళా భద్రత, మహిళా ఆత్మ గౌరవానికి చంద్రన్న నాయకత్వంలోని తెలుగుదేశం కొండంత అండగా నిలుస్తుంది.

---

# టీడీపీ హయాంలోనే మహిళా సాధికారత

**మహిళా బిల్లు గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదన్న పంచుమర్తి**

**- తల్లిని గెంటేసి, చెల్లెళ్లను రోడ్లపాలు చేసిన జగన్ మహిళా పక్షపాతా అని విమర్శ**

అమరావతి: స్వర్ణాంధ్ర సృష్టికర్త, 14ఏళ్లు ముఖ్య మంత్రిగా పనిచేసిన టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి జైలు పాల్జేసి జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో వైసీపీ నేతలు వాళ్లకు వాళ్లే డప్పు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో మహిళా బిల్లు గురించి వైసీపీ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. 1996లోనే మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేశారు.అదీ మహిళాభ్యున్నతి పట్ల చంద్రబాబు నిబద్ధత. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీనే. ఆవిర్భావం నుంచి మహిళల ఉన్న తికి తెలుగుదేశం పాటుపడుతోంది. మగవారితో సమా నంలో ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారు. తెలుగునాట మహిళలకు ఆస్తిలో సగం, ఎన్నికల్లో రిజర్వేషన్లు అంటూ స్త్రీ అభ్యున్నతికి ప్రగతి బాట వేసిన ఘనతా తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని పంచుమర్తి స్పష్టం చేశారు.



### జగన్ రెడ్డికి మహిళా బిల్లు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు డ్వాక్రా సంఘాలు స్థాపించి వారి కాళ్లమీద వారు నిలబడేలా చేస్తే డ్వాక్రా సంఘాలకు జగన్ రెడ్డి తూట్లు పొడిచాడు. డ్వాక్రా పొదుపు నిధులను కాజేశాడు. వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాయని డ్వాక్రా మహిళలు దశాబ్దాలుగా దాచుకున్న అభయహస్తం నిధుల దోచుకున్న చరిత్ర జగన్ రెడ్డిది. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిహక్కు కల్పిస్తే అదే ఆస్తి పంచాల్సి వస్తుందని చెల్లిని గెంటేసిన జగన్ రెడ్డి మహిళా పక్షపాతా? తల్లిని గెంటి, చెల్లెళ్లను రోడ్లపాలు చేసిన జగన్ రెడ్డికి మహిళా బిల్లు గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదిదని అనురాధ నిలదీశారు.

### మహిళా ద్రోహి జగన్‌రెడ్డి

దీపం పథకం ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రన్నను జైలు పాల్జేసిన జగన్‌రెడ్డి మహిళాద్రోహిగా మిగలిపోయాడు. కర్నూలు జిల్లాలో రహేజా అనే ముస్లిం మహిళ.. భర్త అబ్దుల్ సలామ్, పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకుందంటే అందుకు జగన్‌రెడ్డే కారణం. మత్స్యకార మహిళ పద్మను వివస్త్రను చేస్తే నిందితులపై నేటికీ జగన్‌రెడ్డి చర్యలు తీసుకోలేదు. కర్నూలు జిల్లా మహిళా రైతు అనుమాయమ్మను ఓ భూ వివాదంలో న్యాయం చేయకపోగా ట్రాక్టర్‌తో తొక్కించిన జగన్ మహిళా బిల్లు గురించి మాట్లాడటం సిగ్గుచేటు కాదా? విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో యువతిపై అత్యాచారం, తాడేపల్లి సమీపంలో గ్యాంగ్ రేప్ ఘటనలపై ఏ సమాధానం చెప్పలేని జగన్‌రెడ్డి మహిళా బిల్లు గురించి మాత్రం మాట్లాడటానడం విడ్డూరంగా ఉంది. రాజధానికి భూములిచ్చిన అమరావతి మహిళలను బూటుకాలితో తన్నించి అర్ధరాత్రి జైళ్లలో పెట్టి పైశాచిక ఆనందం పొందిన జగన్ మహిళా సాధికారత గురించి మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన కోట్ల రూపాయిల సొమ్ము మింగుతూ మహిళల తాళిబొట్లు తెంచుతూ మహిళలను ఉద్ధరించినట్టు హడావుడి చేయడం జగన్ రెడ్డికే చెల్లిందని అమరాధ విమర్శించారు.

### మహిళా సంక్షేమానికి చంద్రబాబు ప్రాధాన్యత

శాసనసభకు తొలి మహిళా స్పీకర్ నియామకం, విజయవాడలో మహిళా పార్లమెంటు సదస్సు నిర్వహణ, బస్ కండక్టర్లుగా మహిళల నియామకం, మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత చంద్రన్నదే. మహిళలు ఆర్థికంగా, విద్యా పరంగా ఉన్నతి సాధిస్తే అభివృద్ధి త్వరితగతిన సాధ్యమని చంద్రబాబు బలంగా నమ్మారు. అందుకే మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలకు 100కు పైగా సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన చంద్రన్నకు జగన్‌రెడ్డికి పోలికే లేదని అనురాధ స్పష్టం చేశారు.

# గ్రామ, వార్డు సచివాలయాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

## వాటి ఏర్పాటుపై జగన్ ప్రభుత్వాన్ని తప్పుబట్టిన కాగ్

## అమరావతిలో సమీకరించిన భూమి నిరుపయోగంగా ఉందని ఆక్షేపణ




అమరావతి చైతన్యరథం: ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ఏర్పాటును కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సీఏజీ-కాగ్) తప్పుబట్టింది. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా వీటి ఏర్పాటు సరికాదని పేర్కొంది. 2010-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికల్ని కాగ్ సమర్పించింది. వార్డు కమిటీలు లేకుండా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తన ఆడిట్ నివేదికలో వెల్లడించింది. వికేంద్రీకృత పాలన కోసమే వ్యవస్థను ఏర్పాటు చేసినట్లుగా పేర్కొంది. 2019 జులైలో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ... రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసిందని కాగ్ తెలిపింది.

క్షేత్రస్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయడం స్థానిక స్వపరిపాలనను దెబ్బతీయడమేనని పేర్కొంది. స్వపరిపాలన సాధనకు ప్రజా ప్రతినిధులతో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించింది. 2019 ఫిబ్రవరి నుంచి అమరావతికి బడ్జెట్ తోడ్పాటు అందించలేదు. నగరాభివృద్ధి నిధులకు రుణాల సేకరణే ప్రధాన వనరుగా నిర్ణయించారు. అమరావతి అభివృద్ధికి రూ.33,476 కోట్ల సమీకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏపీసీఆర్డీఏ రూ.8540 కోట్లు మాత్రమే అప్పు చేసింది. రాజధాని నగరాభివృద్ధిపై విధాన మార్పు వల్ల 2019 మే నుంచి అభివృద్ధి ప్రణాళికలో అనిశ్చితి నెలకొంది. 55 ప్యాకేజీల పూర్తికి రూ.28,047 కోట్లు అవసరం. అమరావతిలో భూ సమీకరణకు రూ.2,244 కోట్లు ఖర్చు చేశారు. సమీకరించిన భూమి అభివృద్ధి లేకుండా నిరుపయోగంగా ఉంది. ఫలితంగా ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లక్ష్యం నెరవేరలేదని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

# రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరి నశించాలి

## సత్తెనపల్లిలో నిరసన ర్యాలీ చేపట్టిన కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరి నశించాలని, చంద్రబాబుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ సత్తెనపల్లిలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి సిల్క్ డెవలప్మెంట్ వాస్తవాలను ప్రభుత్వ అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిని ఖండిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం శ్రేణులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భీమినేని వందనా దేవి, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు అళ్ల అమరేశ్వరరావు, ఫణిదం గ్రామ మహిళామణులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# భవిష్యత్‌లో జగన్‌రెడ్డి కేబినెట్ మొత్తం జైల్లో చిప్పకూడు తినడం ఖాయం



శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం): శ్రీ భగవాన్ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

## -చిత్రావతి నదిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జలదీక్ష

అక్రమ అరెస్టును నిరసిస్తూ చిత్రావతి నదిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి జలదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవినీతి కేసుల్లో పదేళ్లు బెయిల్‌పై బయట ఉన్న జగన్‌రెడ్డి... ప్రజాసేవకుడైన చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం మున్ముందు ఎలా ముందుకెళ్లాలనే దానిపై జగన్‌రెడ్డి కొత్తదారి చూపించాడు. భవిష్యత్‌లో జగన్‌రెడ్డి అతని కేబినెట్ మొత్తం జైల్లో చిప్పకూడు తింటుంది. చంద్రబాబుతో పెట్టుకొని జగన్ తప్పుచేశాడని వైసీపీ నేతలే అంటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుపై జీవోలు ఇచ్చిన నీలం సహానీ, నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డిలను ఎందుకు విచారించలేదో చెప్పాలని పల్లె మండిపడ్డారు.

# అంగన్వాడీలపై కక్షగట్టిన జగన్ రెడ్డి: ఆచంట సునీత

## న్యాయమైన డిమాండ్లు నెరవేర్చమంటే పోలీస్ జులుం చూపిస్తారా అని మండిపాటు

అమరావతి చైతన్యరథం: అంగన్వాడీల జీవితాలను ఉద్ధరిస్తానంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే మాట తప్పి మడమ తిప్పాడని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత విమర్శించారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చమంటున్న అంగన్వాడీలపై పోలీసులను ప్రయోగించడం జగన్ రెడ్డి పెత్తందారీ విధానానికి నిదర్శనమని సోమవారం ఒక ప్రకటనలో సునీత మండిపడ్డారు. అంగన్వాడీలను ఎక్కడిక్కడ అరెస్టులు చేస్తూ తెలియని ప్రదేశాలకు తరలించడం దుర్మార్గం కాదా? వారికి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా ఇబ్బదుల పాలు చేయడం జగన్ రెడ్డికే చెల్లింది. అసలు అంగన్వాడీలు చేసిన



తప్పేంటి జగన్ రెడ్డీ? తెలంగాణ కంటే ఎక్కువ జీతాలిస్తానని ప్రచారార్భాటం చేసి జీతం పెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో సంక్షేమంలో కోత పెట్టడం దుర్మార్గం కాదా? జీతాలు పెంచక, సంక్షేమం అందక అంగన్వాడీలు ఎలా బతకాలి జగన్ రెడ్డీ? ఇదేనా రాజన్న పాలనంటే? గత టీడీపీ హయాంలో చంద్రబాబు అంగన్వాడీల జీతాలు రూ. 10,500కు పెంచడంతో పాటు ఆదాయ పరిమితి నిబంధన సడలించారు. కానీ జగన్ రెడ్డి నాలుగేళ్లుగా అంగన్వాడీలపై కక్ష కట్టాడు.వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటూ జీతాలు పెంచకుండా ఇబ్బందులుపాలు చేస్తున్నారు. ప్రశ్నిస్తే మెమో ఇవ్వడానికి రాష్ట్రమేమైనా జగన్ రెడ్డి తాత జాగీరా? ఇప్పటికైనా చేసిన మోసానికి చెంపలేసుకుని లక్షా 20 వేలకు పైగా ఉన్న అంగన్వాడీల డిమాండ్లను జగన్ రెడ్డి నెరవేర్చాలి. లేనిపక్షంలో వారంతా తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించడం ఖాయమని సునీత హెచ్చరించారు.

# మచ్చలేని చంద్రుడిగా బాబు బయటకు రావడం ఖాయం



## - ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైసీపీని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## - మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): అక్రమ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగురైతు కమిటీ ఆధ్వర్యంలో వినుకొండ పట్టణంలో 13వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలకు ముఖ్యతిథిగా జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తున్నారని, ఎక్కడుకు వెళ్లినా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌కి చేసిన సేవలను కొనియాడుతున్నారు. సాక్ష్య దారాలు లేకుండా ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా జైలుకు పంపారు, కోర్టులు అడిగితే మాకు సమయం కావాలంటూ అరెస్టు చేసిన తరువాత చార్జిషీట్‌లో పేరు రాసుకొని దుర్మార్గంగా జైలుకు పంపించారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు ఎంతో కష్టపడ్డారని, ఆదర్శంగా నిలిచిన నాయకుడిని అన్యాయంగా జైల్లో పెట్టారని, లక్షల కోట్లు అవినీతి చేసి రూ.43 వేల కోట్లు అవినీతి చేసి ఈడి అస్తులను జప్తు చేసిందని ఏ1 ముద్దాయిగా ఉన్న జగన్.... గజదొంగ పాలకుడు అయ్యి నీతిమంతులను జైల్లో ఉంచుతున్నారని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్రజలందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచం మొత్తం చంద్రబాబుపై అక్రమ అరెస్టుని ఖండిస్తూ దుర్మార్గం అని ప్రజలు పోరాటాలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై చేస్తున్న అసత్య ఆరోపణలు ప్రతి ఒక్కరు ఇంటింటికి తిరిగి బాబుపై పెట్టిన తప్పుడు కేసు వివరాల్ని ప్రజలందరికి తెలియజేయాలని జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు గోపాల శివయ్య,రాష్ట్ర తెలుగురైతు టిడిపి అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు,వంకాయల పాటి పేరయ్య, లగడపాటి



వెంకటరావు, బచ్చు అంజిరెడ్డీ, సోమేపల్లి బ్రహ్మయ్య, మాక్కెన కొండలు, గోరంట్ల హనుమంతరావు,గన్నమనేని వెంకయ్య, యరబిక్కి వెంకటరావు, రొడ్డా వీరాంజనేయ రెడ్డీ, వెంకటేశ్వర రెడ్డి, ఉప్పలపాడు అంజిరెడ్డీ,పల్లమీసాల దాసయ్య, మాదినేని ఆంజనేయులు, గద్దె వీరమస్తాన్ రావు,సోమేపల్లి శ్రీను, బోట్ల అంజయ్య, ముత్తినేని ఏడుకొండలు,కర్నాటి వెంకటరెడ్డి,బెల్లంకొండ సైదులు, కాటం వెంకట కోటేశ్వర రావు, రావూరి నారాయణ,దొడ్డ ఏడుకొండలు, నియోజక వర్గంలో ఉన్న రైతు నాయకులు జిల్లా, రాష్ట్ర మండల తెలుగురైతు కమిటీ సభ్యులు మరియు టిడిపి నాయకులు పాలొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై ఎన్ఆర్ఐల ఆగ్రహం

# బాబుకు మద్దతుగా పలు దేశాల్లో రిలే నిరాహార దీక్షలు, నిరసన ర్యాలీలు







ప్రవాసాంధ్ర (చైతన్యరథం): స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో ఆరోపణలతో అరెస్టైన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. అరెస్టుకు వ్యతిరేకంగా డెట్రాయిట్ ఎన్నారైలు మరోసారి కదం తొక్కారు. సీబీఎన్తో పాటే తామంటూ.. భారీ స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఆదివారం ఫార్మింగ్టన్ హిల్స్ లో ఈ రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ దీక్ష కొనసాగింది. 'బాబుతో పాటే మేము', 'బాబు అరెస్టు అక్రమం' అంటూ ఎన్నారైలు నినదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే అమెరికాలోని చంద్రబాబు అభిమానులు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కా మ్ కేసులో చంద్రబాబు అరెస్టు విషయం తెలియగానే అమెరికాలోని మిచిగాన్ స్టేట్స్ లోని డెట్రాయిట్ నగరంలోని తెలుగు ఎన్నారైలు ఒక్క చోటికి చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నిరసన వ్యక్తం చేసిన ప్రదేశంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టి తమ వ్యతిరేకతను ప్రదర్శించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఈ డెట్రాయిట్ తెలుగు ఎన్నారైలు ఆరోపించారు. రాజకీయ కుట్రతోనే కక్ష కట్టి చంద్రబాబును జైల్లోకి పంపించారని విమర్శించారు.

### స్కాట్లాండ్‌లో ఆందోళన నిర్వహించిన తెలుగు ఎన్ఆర్ఐలు

తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ స్కాట్లాండ్‌లో ఎన్నారైలు నిరసన తెలియ చేశారు. స్కాట్లాండ్ రాజధాని ఎడిన్బర్గ్ నగరంలోని ప్రిన్సెస్ స్ట్రీట్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు పాల్గొని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో తాము ఎలా ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకున్నామో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్రజాస్వామిక, కక్షపూరిత పరిపాలన వల్ల తమ మాతృభూమి అభివృద్ధి తిరోగమనంలో వెళ్ళటంపై తమ ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు లాంటి మరో నాయకుడిని తమ జీవితంలో మరొకరిని చూడలేమని, ఈ సమయంలో చంద్రబాబుకు అండగా నిలబడలేకపోతే ఈ అక్రమాలు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులదాకా వచ్చినప్పుడు వారికి అండగా నిలబడటానికిఎవరూ ఉండరని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నారైలు ప్రస్తుత పాలకుల వ్యవహార శైలిని, వారి నియంత్రణ లో ఉన్న వివిధ వ్యవస్థల పనితీరుని చర్చించి రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబు నాయుడు భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

### నెథర్లాండ్స్‌లో బాబుకు మద్దతుగా నిరసన ర్యాలీ

చంద్రబాబు అక్రమ ఆరెస్టును ఖండిస్తూ ఆదివారం (24-09-2023) నెథర్లాండ్స్‌లోని హేగ్ నగరంలో భారతీయ రాయబార కార్యాలయం నుండి అంతర్జాతీయ న్యాయస్థానం వరకు తెలుగుదేశం అభిమానులు జోరు వర్షంలోను ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోలీస్ వ్యవస్థ, న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించాలని శాంతి భవనంగా భావించబడే అంతర్జాతీయ న్యాయస్థానం వద్ద "అక్రమ ఆరెస్టు ఆపాలి", "మేము సైతం బాబు కోసం", "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి విఆర్ విత్ సీబీఎన్", "ఇంటికో ఐటీ ఉద్యోగం బాబు గొప్పతనమే" "సైకో పోవాలి... సైకిల్ రావాలి" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప నాయకుడు జైల్లో ఉండడం తమకు ఎంతో బాధకలిగించదన్నారు. బాబుకు సంఘీభావంగా రోడ్డెక్కామని వక్తలు పేర్కొన్నారు. అక్రమ కేసుల నుంచి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ టీడీపీ నెథర్లాండ్స్ అధ్యక్షులు వివేక్ కరియావుల, ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ కోక నాయకత్వంలో ముఖ్య సభ్యులు మధుకర్ రెడ్డి బండార్ల, బాలు అల్లిడి, వినోద్ బుద్ధి, మహీధర్ ఉడత, సునీల్ వేములపల్లి, రవితేజ చెరుకూరి, రమేష్ నెల్లూరి, పవన్ కోర, నవీన్ ఆచంట, తారక్, రాజ్ ఇంటూరి, సంపత్ ఐనంపూడి, శివ భైరపనేని, షబ్బీర్ సాహెబ్, శుభాని షేక్, రామకృష్ణ ప్రసాద్ ముప్పా తదితరులు పాల్గొన్నారు.

























# రాష్ట్రవ్యాప్తంగా 13వ రోజూ.. కొనసాగిన టీడీపీ ఆందోళనలు










అమరావతి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణుల ఆందోళనలు 13వ రోజు సోమవారం కూడా కొనసాగాయి. అన్నవరం సత్యదేవుని సన్నిధిలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నిర్దోషిగా విడుదల కావాలని భువనేశ్వరి కోరుకున్నారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు మహాయాగం నిర్వహించారు. పెనుకొండ నియోజకవర్గంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ "ఆమరణ నిరాహారదీక్ష" చేపట్టారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలం పాపంపేట పరిధిలోని జొన్న ఐరన్ మార్ట్ నందు మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కొడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఆకేపోగు ప్రభాకర్ అధ్వర్యంలో కొడుమూరులో టీడీపీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన ద్వారా నిరసన తెలియజేశారు. అనంతరం రిలే దీక్షలో పాల్గొన్నారు. అనకాపల్లి నియోజకవర్గం, కశింకోట మండలం, పేరాంటాల పాలెం గ్రామంలో శివుడికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 500మంది మహిళలు శారద నది నుంచి బిందెలుతో నీళ్ళు తెచ్చి శివుడికి అభిషేకం చేశారు. పరమ శివుడి అనుగ్రహంతో చంద్రబాబు క్షేమంగా తిరిగి రావాలని పూజలు నిర్వహించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పాతూరు మాసుంబి దర్గా నుండి పెనుగొండ బాబయ్య దర్గా వరకు నాలుగు రోజుల పాదయాత్రను టీడీపీ నాయకులు ప్రారంభించారు. పలువురు టీడీపీ నాయకులు పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో విజయవాడ సిద్ధార్థ కాలేజీలో నెలకొల్పిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టును అందులో ఉన్న పరికరాలను మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రాఘురాం, కొనకళ్ళ నారాయణరావు, పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులు పరిశీలించారు. మాడుగుల నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంఛార్జ్ పివిజి కుమార్ అధ్వర్యంలో టీడీపీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. విజయవాడ ధర్నాచౌక్‌లో శాంతియుత నిరాహారదీక్షకు పోలీస్ కమిషనర్ అనుమతి తిరస్కరించడంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులు కలిసి అనుమతి ఇవ్వాలని కోరారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న సామాన్య ప్రజలను, రాజకీయ నాయకులను తీవ్ర ఇబ్బంది పెడుతూ మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారని కృష్ణా జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి జిల్లా నాయకులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న అధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం గుండుమల తిప్పేస్వామి ముత్తెపల్లి గేట్ నుంచి అగలి శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం వరకు అక్కడి నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు 10కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. అగలి శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో చంద్రబాబు త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణదుర్గం టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం పావగడ పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టి ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీకి రాజకీయ పార్టీల నేతలు, ఐటీ నిపుణులు, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ అభిమానులు మద్దతు తెలిపారు. అనంతరం పావగడ పట్టణంలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉంగుటూరు నియోజవర్గం ఉంగుటూరు గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అధ్వర్యంలో జలదీక్ష నిర్వహించారు. శింగనమల నియోజకవర్గం నాయనపల్లి క్రాస్ వద్ద నిరసన తెలియజేస్తుండగా రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజును పోలీసులు అరెస్టు చేసి శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించారు. చంద్రబాబును జైలు నుంచి త్వరగా విడుదల చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. పుట్టపర్తి నియోజకవర్గం చిత్రావతి నదిలో మాజీ మంత్రి జలదీక్ష నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్వర్యంలో ఆటోనగర్లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్ కు నిరసనగా స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థులు నిరసన దీక్ష చేశారు. విశాఖ టీడీపీ కార్యాలయం నుంచి పల్లా శ్రీనివాసరావు, గండి బాబ్జీ, ప్రణవ్ గోపాల్, పుచ్చా విజయ్, అనంతలక్ష్మి, ఇతర నాయకులు మొబైల్ ఫ్లాష్ లైట్లతో ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యకర్తల ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో పార్టీ శ్రేణులు బారికేడ్లు తోసుకుని రోడ్డుపైకి వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. చంద్రబాబునాయుడురికి న్యాయం చెయ్యాలని న్యాయదేవతని కోరుతూ కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అధ్వర్యంలో రావులపాలెంలో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, నక్కా ఆనందబాబు, ఎండీ షరీఫ్, రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, కె.ఎస్ జవహర్, తెనాలి శ్రావణ్ కుమార్, జీవి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, మల్లెల లింగారెడ్డి, పులివర్తి నాని, నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.










# తుగ్లక్, హిట్లర్, గోబెల్స్‌కు ప్రతిరూపం జగన్?

ఏది సత్యం, ఏది అసత్యం,ఏది న్యాయం,ఏది అన్యాయం అనే అంశాలను ప్రజలు గుర్తించాల్సి వుంది. మరో సారి అధికారంలోకి రావడం కొరకు చంద్రబాబుని అవినీతి పరుడుగా చిత్రించేదుకు ఏటువంటి అధారాలు లేకుండా అక్రమ కేసుపెట్టి చంద్రబాబును అన్యాయంగా జైలులో పెట్టించి చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు జనాన్ని బురిడీ కొట్టించాలని చూస్తున్న దగా నాయకుడి చరిత్ర ప్రజలు తెలుసు కోవాలి. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆర్థిక ఉగ్రవాదానికి పాల్పడిన ఆర్థిక నేరస్థుదు ఎటువంటి నేరానికి పాల్పదని మచ్చలేని నాయకుడు పై చేస్తున్న అవినీతి ఆరోపణలు చెయ్యదం సిగ్గు చేటు. గాలి మంద గాలి అరోపణలు చేస్తున్నారు. ప్రపంచం నివ్వెర పోయే స్థాయిలో అవినీతికి పాల్పడి,ఏ స్థాయిలో నీతికి, నిజాయితీకి నిలువ లేకుండా చేసి తెలుగువారంటే అంతా, మోసం, దగా అన్న భావన ప్రపంచం అంతా కల్పించిన జగన్ రెడ్డి చంద్రబాబుని అవినీతి పరుదుగా చిత్రించడం చూసి ప్రపంచ వ్యాప్తంగా ప్రజానీకం ఛీ కొడుతున్నారు. రెండవ సారి అధికారంలోకి రావడం కొరకు అధారాలు లేని కేసులు పెట్టి చంద్రబాబును అవినీతి పరుడుగా చిత్రించడానికి పడరాని పాట్లు పదుతున్నారు. అవినీతి అంటూ చంద్రబాబు పై జగన్ గ్యాంగ్ చేస్తున్న రాద్దాంతం అంతా కూడా రాజకీయ దురుద్దేశంతోనే తప్పమరొకటి మాత్రం కాదు. ఏ విధంగా అయినా ప్రజల్ని మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనం పొందటానికేనని అర్థమవుతుంది. ఒక పక్కన రాష్ట్ర ప్రజల ముందు దోషిగా నిలబడి కూడా అవినీతి గురించి సుద్దులు చెప్పడం అంటే అంతకన్నా మరో మోసం లేదు. వైఎస్ హయాంలో అంతా ప్రజల కోసమేనంటూ విచ్చగా సాగిన అవినీతి యజ్ఞంలో కొల్లగొట్టబడిన ప్రజాధనాన్ని నిగ్గు తేల్చదానికి దర్యాప్తు సంస్థలు ఎంత శ్రమ పడ్డాయో రాష్ట్ర ప్రజలే కాదు దేశ ప్రజలందరూ చూశారు. రూ.43 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు బొర్రె పెట్టినట్లు సిబిఐ తేల్చి 17ఛార్జిషీట్లు వేసింది. అన్నీ ఛార్జిషీట్లలోను జగన్ ని మొదటి ముద్దాయిగా తేల్చింది. తండ్రి అధికారానికి అడ్డం పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాలు కాలరాసి,రాష్ట్రాన్ని మాఫియాల మాయం చేసి లక్షకోట్ల ప్రజాధనం దిగమింగిన ఘనుడు జగన్ రెడ్డి .జగన్ ఆర్థిక నేరాలు పలు దేశాలకు సైతం విస్తరించాయని న్యాయస్థానాలు నివ్వెరపోయాయి. అవినీతిపరులను దీప స్తంభాలకు ఉరి తీయాలని తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు చట్టబద్ధంగా అలా ఆదేశించే వీలు లేకపోయిందంటూ కొన్నేళ్ళ క్రితం బాధపడింది,అట్లాగే చైనా జాతీయుడిగా జగన్ ఇంత దోపిడీకి పాల్పడి వుంటే అక్కడ అతనికి నిర్దాక్షిణ్యంగా మరణశిక్ష అమలు జరిగేది. ప్రపంచంలో మరే ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో అయితే జగన్ బతుకు శంకరగిరి మాన్యాలు పట్టి వుండేది. అయినా జగత్ కిలాడి అయిన జగన్ రెడ్డి తానే నిజాయితీ పరుడుగా అమాయక జనం చెవిలో పూలు పెడుతు న్నాడు. గతంలో ముంబయిని వణికించిన మాఫియా శక్తుల్లో అరుణ్ గావ్లీ ఒకడు. తరువాత అరుణ్ గావ్లీ 1997లో అఖిల భారతీయ సేన పేరిట ఓ రాజకీయ పార్టీ స్థాపించి 2004లో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యాడు పాపం పండి నేడు జైల్లో వున్నాడు సమాజానికి చీడ పురుగుల్లాంటి అరుణ్ గావ్లికి, జగన్ గ్యాంగ్‌కి ఎందులోనూ తేడాలేదు.

తండ్రి వైఎస్ ముఖ్యమంత్రి కాక ముందు ఇల్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి వుంది అని మొర పెట్టుకున్న కుటుంబం, కర్నాటకలో 22.5 మెగావాట్ల చిన్న సెకండ్ హ్యాండ్ విద్యుత్ ప్లాంట్ 1998 లో ఎవరి దగ్గరో కొని 2004 వరకు దాంతో కుస్తీలు పడుతున్న పుత్ర రత్నం దశ అయిదేళ్లలో తిరిగి వేల కోట్ల రూపా యల విలువచేసే బహుముఖ వ్యాపార సామ్రాజ్యం విస్తరించింది అంటే ఆది అంతా రాష్ట్రాన్ని ఏదా దోచిన దురాగతం కాదా? జగన్ బొక్కింది గాలికి పోయే ప్యాల పిండి కాదని, ప్రజలకు దక్కాల్సిన వేల కోట్ల ప్రజా ధనం అని జగన్ గ్యాంగ్ గుర్తించాలి, జలయజ్ఞం, గనులు, సెజ్‌లు, క్యారిడార్లు, పోర్టులు, నాలెడ్జ్ హబ్‌లు, లేపాక్షి, ఒడిస్సీ, ఎకనామిక్ సిటీలు, రస్ అల్ ఖైమా, ఎమ్మార్ ఇలా రాజావారి కన్ను పడ్డ ప్రతిదీ కుంభకోణమే. ఏమి జరగని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏదో జరిగిపోయిందని తన ముందుకు వస్తే నోరుపట్టే వారిని,వెనక్కి వస్తే దోచేళ్లు పట్టేవారిని ఊరూరు పంపించించి ప్రెస్ మీట్లు పెట్టించి చంద్ర బాబు అవినీతికి పాల్పడినట్లు ప్రచారం చేయిస్తున్నాడు. తన తండ్రి వైఎస్ వివిద రూపాల్లో అవినీతి యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడానికి సత్ పరిపాలనా సూత్రాలను, రాజ్యాంగ యత్రాంగాలను కాల రాసిన భ్రష్ట చరిత్ర వైఎస్‌ది. జగన్ దాచింది అంతా జనాన్ని దొచ్చిందే. రాష్ట్రసర్వతా ముఖాభివృద్ధికి దోహద పడాల్సిన వనరులతో హవాలా నడిపి లెక్కలేనన్ని బినామీ కంపెనీలతో చట్టం కళ్ళు కప్పి నేర పూరిత కుట్రలకు పాల్పడిన జగన్ నేడు పత్తిత్తు మాటలు చెబుతున్నారు.రాజకీయ డ్రామాలు రక్తి కట్టించడంలో జగన్ అభినవ నటుడు ,అయన జగన్నాటకం ముందు పగటి వేషం అనేక కళారూపం వెనకబడి పోయింది. ఎంతగా నటిస్తే అంతగా రాజకీయం పండుతుందని జగన్ అత,ప్రజల్ని ఏదో విధంగా మోసం చెయ్యడమే అయన లక్ష్యం.చట్ట బద్ధ పద్ధతుల్లో,ప్రజ్ఞా పాటవాలతో ఎవరు ఎదిగినా ఎవరికి అభ్యంతరం ఉండదు.ఏల్ల వేళలారాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన ముఖ్య మంత్రి ఎల్లలెరుగని కుంభకోణాలతో జన ఖజానాకు చెందాల్సిన సమస్థాన్ని తన కుటుంభానికి దోచిపెట్టిన తీరు నభూతో. అధికారాన్ని అడ్డం పెట్టుకొని. ప్రజా దనం దోపిడి తప్ప ప్రజాసేవ అంటే ఏంటో తెలియని జగన్ జనం కోసమే పుట్టినట్టు జగన్నాటకా లు ఆడుతు న్నాడు. అక్రమంగా తన తండ్రి తవ్విపోసిన మంది సొమ్ముతో వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకొని నీతులు చెప్పడం సిగ్గుచేటు. నాలుగేళ్లక్రితం వరకు ప్రతి శుక్ర వారం బోనులో నిబడిన పెద్దమనిషి, ఆస్తులు జప్తు చేయించుకున్న జగన్‌రెడ్డి చంద్రబాబు అవినీతి పరుదు ని ప్రజలను నమ్మించదానికి అవస్థలు పడుతున్నారు.

ముస్సోలినీ, సద్దాం హుసేన్, ఇడీ అమీన్, హిట్లర్ ఆలోచనల ప్రతి రూపమే జగన్ అని చెప్పాలి. అధికారం గర్వంతో, లెక్కలేని తనంతో,రాక్షస పాలన సాగిస్తున్నారు. అహంకారులకు గర్వపోతులకు ప్రజల చేతిలో శృంగభంగం తప్పదు. ప్రజాస్వామ్యంలో పాల కులను ప్రశ్నించే,విమర్శించే హక్కు ప్రతిపక్షానికి, పౌరులకు రాజ్యాంగం కల్పించింది.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్టికల్ 19ని అడ్డుకొనే చట్టమే లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు శాంతి యుతంగా ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, రోడ్‌షోలు నిర్వహించరాదంటూ అనుమతి నిరాకరించడం దుర్మార్గపు చర్య. జగన్ పరిపాలనలో ప్రజాస్వామ్యానికి పెదరెక్కలు విరిచే వికృతం విశ్వ రూపం దాల్చింది. రాష్ట్రంలో ప్రతిపక్షాలు నిరసనలు, దర్నాలు, దీక్షలు నిర్వహించే హక్కుకూడా లేకపోతె ఇది ప్రజా స్వామ్యమా? జగన్ స్వామ్యమా? రాష్ట్రం ఏమన్నా జగన్ జాగీర్ అనుకొంటున్నారా? జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి 144, సెక్షన్ 30 యాక్టు నిరంతరం అమలు చేస్తూనే వున్నారు. తానూ ప్రతి పక్షంలో వున్నప్పుడు అనేక రోజులు రోడ్లపై పాద యాత్రలు,దీక్షలు చేశారు? అనాడు తెలుగుదేశం ప్రభుత్వం అడ్డుకొంటే జగన్ రెడ్డి పాద యాత్ర చేసేవారా? స్వాతంత్రోద్యమంలోకానీ, 1975 నాటి ఎమర్జెన్సీలో ఇలాంటి పరిస్థితులు చూడ లేదని, ఏపీలో నయా ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నా యని, ఎమర్జెన్సీ పరిస్థితులను కళ్లారా చూసిన పెద్దలు చెబుతున్నారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినా, పౌరహక్కులను కాలరాసినా ప్రజలు రోడ్లమీదకు వచ్చి నిరసన తెలిపినా పోరాటాలు ఆగలేదు. కానీ ఇప్పుడు ఊరూరా పోలీసులే. హౌస్ అరెస్టలు చేస్తూ ఇళ్లనే జైలు గా మార్చేస్తున్నారు. రాజకీయ కక్షతో చంద్రబాబును జైల్లో పెట్టడం అంటే రాష్ట్రంలో ఎంత దారుణ పరిస్థి తులు ఉన్నాయో అర్థం అవుతుంది. రాజకీయ ప్రత్య ర్థులతో పాటు సామాన్యులకూ వేధిస్తున్నారు. లాఠీచార్జ్ చేయడం, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.జగన్ ఏలుబడిలో జగన్ రెడ్డి రాజ్యాంగం అమలవుతోంది. ఐపీసీ కాదు. వైసీపీ చట్టం అమలవుతోంది. స్వతంత్ర భారత చరిత్ర లో ఎమర్జెన్సీలో మాత్రమే రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులు హరించాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీకి మించిన అణచివేత కొనసాగుతోంది. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దుల్లో పాకిస్థాన్ బోర్డర్‌ను తలపించే విధంగా వందల మంది పోలీసులను, పారా మిలటరీ బలగాలను మోహరించె య్యడం దారుణం .అక్రమ కేసులో అరెస్టు అయిన చంద్రబాబు కుటుంబానికి మద్దతు తెలిపేందుకు హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి బయలు దేరిన ఐటీ ఉద్యోగుల కార్ల ర్యాలీని అడ్డుకోవడానికి రాష్ట్ర పోలీసు యంత్రాంగం సర్వ శక్తులు ఒడ్డింది. అడుగడుగునా అడ్డంకులు సృష్టించింది. తెలంగాణ నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎక్కడిక్కడ కార్లను ఆపేసి, రోడ్డు పక్కకు నిలిపేశారు.ఎక్కడికి వెళ్తున్నారు? ఎందుకు వెళ్తున్నారు? అంటూ ప్రశ్నలు సంధించి వేధించారు. అయినా హైదరాబాద్‌లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులు పట్టువదలని విక్రమార్కుల్లా అడ్డంకులు ఛేదించుకొని రాజమండ్రికి చేరుకొని నారా బ్రాహ్మణిని కలసి మద్దతు తెలిపారు.

జగన్ ప్రభుత్వం ఘోరంగా వ్యవహరిస్తుంది. ప్రతిపక్షానికి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక, అక్కసుతో, దుర్బుద్ధితో నిరసనలు, దర్నాలు, దీక్షలు, ర్యాలీలు అడ్డుకొంటున్నది. ప్రతిపక్షాల స్వేచ్ఛకు గోరీ కట్టే నిరంకుశ ధోరణికి సమాధి కట్టకపోతే ప్రజా స్వామ్యం మనుగడ సాగించదు.స్వార్థంతో ఎంతటి నీచ చర్యకైనా వెనకాడని విపరీత మనస్తత్వం గల జగన్ రెడ్డి రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా పాలన సాగిస్తామని ప్రమాణం చేసి అధికార పీఠం అదిష్టించిన జగన్ రెడ్డి ఆ ప్రమాణాన్ని పాతాళంలో పాతరేశారు. జగన్ ఫాసిస్టు క్రూర మనస్తత్వానికి అధికారం తోడై ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం మంటకలిసి పోతుంది. ప్రభుత్వం మాదే,వ్యవస్థలు మావే, మేము చేసిందే చట్టం,మేము చేసేదే పరిపాలన అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. తమ ప్రభుత్వానికి ఎవ్వరూ ఎదురు రాకూడదని, తమకు అందరూ భయపడాలని నిరంకుశంతో, నిర్భం దాలతో పాలన సాగిస్తున్నారు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది. దానిని ఎవ్వరు అతిక్రమించరాదని, సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరిపే హక్కు రాజకీయ పక్షాలకు ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. పాలకులు నిరంకుశంగా,నాప్రభుత్వం నా ఇష్టం అన్న విధంగా వ్యవహరిస్తుంటే ప్రజలు,ప్రతి పక్షం మాత్రం చట్టాలను, జీవోలను ఎందుకు గౌరవించాలి?

రాజ్యాంగ అధినేతగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై గవర్నర్ తక్షణ మే జోక్యం చేసుకోవాలి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజా స్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత గవర్నర్ దే. రాజ్యాం గానికి అనుగుణంగా రాష్ట్రంలో పాలన లేనప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత గవర్నర్ దే. రాష్ట్రంలో పరిణామాలను గవర్నర్ ఉపేక్షించ రాదు. ప్రజాస్వామ్యాన్ని చెల్లని కాసుగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదే. అఖిల భారత సర్వీస్ అధికారులు సర్వీసులో చేరే ముందు రాజ్యాంగాన్ని,చట్టాలను కాపాడతామని ప్రమాణం చేస్తారు. కానీ నేడు ప్రజా ప్రయోజనాలను,రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షిస్తూ రాజ్యాంగ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ఐ ఏ ఎస్,ఐపిఎస్ అధికారులు గుర్తించకపోవడం బాధా కరం. ఏ ప్రభుత్వం శాశ్వతం కాదు.ప్రభుత్వాలు ఐదేళ్ల కొక సారి మారుతుంటాయి. వీరు మాత్రం 60 ఏళ్ళు పదవుల్లో కొనసాగుతారు. అఖిల భారత సర్వీసు అధికారులకు రాజ్యాంగ నిర్మాతలు కల్పించిన హక్కులు, అధికారాలు సామాన్యమైనవి కావు. కానీ చట్టానికి,రాజ్యాంగానికి వ్యతిరేకంగా బాధ్యత లేకుండా పనిచేస్తూ వ్యక్తి గుర్తింపు కోసం,ప్రమోషన్లకు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అధికార పార్టీకి ఊడిగం చేస్తున్నారు. శాంతియుత ప్రదర్శనలకు సభలకు, ర్యాలీలకు, అనుమ్మతులు నిరాకరించడం,ముందస్తు అరెష్టులకు పాల్పడటం, గృహ నిర్బంధాలు వంటి నిరంకుశ చర్యలతో పాలన సాగిస్తున్నారు.అధికార పార్టీ దన్నుతో పోలీసులు అత్యంత పాశవికంగా ప్రవర్తిస్తున్నారు. జగన్ రెడ్డి అహంకారంతో,ప్యూడలిస్ట్ స్వభావంతో పరిపాలనసాగిస్తున్నారు.ఇప్పటికే జగన్ ప్రభుత్వ, వేధింపులు, సాధింపులు, నియంతృత్వంపై జాతీయ,అంతర్జాతీయస్థాయిలో చర్చ జరుగుతున్నది. ఇప్పటికైనా పోలీసులు అధికార పార్టీకి అడుగులకు మడుగులొత్తుతూ ప్రజల, ప్రతిపక్షాల హక్కులను హరించడం మంచిది కాదని గుర్తించాలి.రాష్ట్రంలో పోలీసులు నేరం చేసిన వారిని కాపాడుతున్నారు. భాదితుల పక్షాన నిలుస్తున్న ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ప్రజలకు విధేయులుగా వుండాల్సిన పోలీసు వ్యవస్థ పాలకులకు విధేయులుగా వున్నామని నిరూపించుకోవడానికి పోలీసు వ్యవస్థ అంతులేని ఆరాటం ప్రదర్శిస్తుంది. ప్రజల తిరుగు బాటుతో ప్రపంచ చరిత్రలో ఎందరో నియంతలు కాల గర్భంలో కలిసిపొయ్యారు .జగనొక లెక్కకాదు.ప్రజలు ఇప్పటి వరకు సహనంతో వున్నారు. ఇంక ప్రజలు సహించే పరిస్థితిలేదు. ప్రజల చేతిలో ఓటమి శిక్షకు జగన్ గ్యాంగ్ అంతా సిద్ధంగా ఉండాలి. ప్రజాస్వామ్య పెడరెక్కలు విరిచే ధోరణిని అరికట్టాలి. ఏది ఏమైనా రాష్ట్రంలో ఒక హిట్లర్, ఒక తుగ్లక్, ఒక గోబెల్స్ లకు ప్రతిరూపం అయిన పరిపాలన సాగుతుందని, ప్రజలు,ప్రజాస్వామ్య వాదులు అంటున్నారు.

## కర్ణాటకలో చంద్రబాబుకు మద్దుతుగా నిరసన ర్యాలీ

**- వెంటనే విడుదల చేయాలని డిమాండ్ -**

కర్ణాటక (చైతన్యరథం): చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు జిల్లా పావగడ పట్టణంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టకు వ్యతిరేకంగా నినాధాలు చేస్తూ... రెండు కిలోమీటర్ల మేర నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మేము సైతం బాబు కోసం నినాధాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, శ్రీ శనేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటకలోని పలు పార్టీలు, ప్రజాసంఘాలు, రైతు సంఘాలతో పాటు జనసేన నేతలు మద్దతు తెలిపాయి. కర్ణాటకలో చేపట్టిన అందోళన కార్యక్రమాలకు కళ్యాణదుర్గం ఇంచార్జ్ ఉమామహేశ్వర్ నాయుదు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వాన్ని కౌరవులకు పట్టిన గతే వైసీపీ ప్రభుత్వానికి పడుతుందన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. ఆయన కేవలం ఆంధ్రకే కాదు.. అన్ని ప్రాంతాల్లో పేరుగాంచిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. గతంలో పలువురిని ప్రధాన మంత్రులు చేసిన ఘనత ఆయనదని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి ప్రస్తుతం ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ ఓర్వలేకే చంద్రబాబును అరెస్టు చేయించారని విమర్శించారు. సైకో జగన్ సైతాన్ల వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం



చేశారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటుతో జగన్‌కు బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

# అణచివేతలు, నిర్బంధాలు ఇంకెంతకాలం?

రాష్ట్రంలో ఖాకీస్వామ్యం కరాళనృత్యం చేస్తోంది. రాజ్యాంగం ప్రసాదించిన పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడమే నేరంగా భావించి అక్రమ కేసులు పెట్టి, అరెస్ట్ చేసి వేధిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో ఇటలీ నియంత ముస్సోలినీ ఫాసిజంతో, జర్మన్‌లో హిట్లర్ నాజీయిజంతో ప్రజలను అనేక రూపాల్లో వేధించేవారు. ఫాసిజం, నాజీయిజాలకు ప్రతిరూపం జగన్. పోలీసుల అరాచకం హద్దులు దాటిపోయింది. సీఐడీ అధికారులు రజాకార్లను తలపిస్తున్నారు. వైసీపీ శ్రేణులు ప్రజలపై, ప్రతిపక్ష నాయకులపై దాడులు చేస్తున్నా పోలీసులు చూసీచూడనట్లు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. అదను దొరికితే వైసీపీ శ్రేణులు చేస్తున్న దాడులను ప్రోత్సహిస్తున్నారు. తెలుగుదేశం కార్యకర్తలపై వైసీపీ దాడులు చేసిన సందర్భంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు స్వీకరించకుండా తిరిగి వారిపైనే తప్పుడు కేసులు పెడుతున్నారు. ముద్దాయిలకు మాత్రం పోలీస్ స్టేషన్‌లో సకల మర్యాదలు చేసి సాగనంపుతున్నారు. 144, సెక్షన్ 30 కేవలం ప్రతిపక్షాలకు మాత్రమే వర్తిస్తోంది. పాలకపక్షానికి ఈ సెక్షన్లు వర్తించవు. వారు యథేచ్ఛగా సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించుకోవచ్చు. కొంతమంది పోలీసు అధికారులు అధికార పార్టీ మెప్పుకోసం పోటీపడి తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై రెచ్చిపోతూ అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. పాలకపక్ష దౌర్జన్యాలపై పోలీసులు పెదవి విప్పరు, కనీసం కన్నెత్తి కూడా చూడరు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై భువనేశ్వరి, బ్రాహ్మణికి తమ సంఘీభావం తెలిపేందుకు హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి వస్తున్న ఐటీ ఉద్యోగులను అడ్డుకున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో వందలాది మంది పోలీసులను మోహరించారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా లేకుండా జులుం ప్రదర్శిస్తూ ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి తమ సంఘీభావం తెలిపారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో కూడా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం కూడా ఆందోళనలను అడ్డుకోలేదు. ఇక్కడ ఎందుకు ఇన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారు? ఐటీ ఉద్యోగులు స్వరాష్ట్రంలోకి రావడానికి పాస్ పోర్ట్, వీసాలేమైనా కావాలా? విజయవాడలోని వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శాంతియుత నిరసన తలపెట్టేందుకు యత్నించగా అడ్డుకున్నారు. విద్యార్థులు ఇళ్లకు వెళ్ళిపోవాలని హుకూం జారీ చేశారు. కాలేజీల్లో ఉన్న విద్యార్థులను బలవంతంగా బయటకు పంపారు. కాలేజీ యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి సెలవులు ప్రకటింపజేశారు.


మన్నవ సుబ్బారావు

రాజమహేంద్రవరంలో చంద్రబాబు కుటుంబ సభ్యులు బసచేసిన శిబిరం వద్దకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలిరాగా వారిని అనుమతించకపోగా.. వారిపట్ల దురుసుగా ప్రవర్తించారు. నారీ-శక్తి పేరుతో విశాఖలో జరిగిన మహిళల ఆందోళనలను సైతం కర్కశంగా అణచివేసే ప్రయత్నం చేశారు. గాంధేయమార్గంలో నిరసన తెలిపే వారిపై కేసులు పెట్టి గృహనిర్బంధం చేస్తున్నారు. దీనికితోడు దొరికిన వారిని దొరికినట్లు లాఠీలతో చావబాదుతున్నారు.

రాష్ట్రంలో చట్ట వ్యతిరేక పాలన కొనసాగుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారానికి, తమ స్వప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను జగన్ రెడ్డి వాడుకుంటున్నారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఖాకీలు స్వైరవిహారం చేస్తున్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో వచ్చేందుకు అనుమతి ఇవ్వలేదు. ఆయన రోడ్డుమార్గాన వస్తుంటే అడ్డుకున్నారు. లోకేష్‌ను సైతం తన తండ్రి వద్దకు వెళ్లనీయకుండా నిర్బంధించారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు వివిధ దేవాలయాల్లో పూజలు చేయడానికి వెళ్తుంటే అడ్డుకున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజు మొదలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25వేల మందిపై కేసులు నమోదు చేశారు. బాపట్ల సముద్ర తీరంలో చంద్రబాబు సైకత శిల్పాన్ని రూపొందించారని కేసులు పెట్టడం పోలీసుల దాష్టీకానికి పరాకాష్ట. రిలే దీక్షా శిబిరాలకు టెంట్లు, కుర్చీలు అద్దెకు ఇచ్చేవారినీ కేసుల పేరుతో బెదిరిస్తున్నారు. ప్రైవేటు స్థలాల్లో దీక్షా శిబిరాలు నిర్వహిస్తుంటే స్థలాల యజమానులను హెచ్చరిస్తున్నారు.

పోలీసుల కంటే దొంగలు, దోపిడీదారులే నయమని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. భూవివాదాల్లో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రైవేటు పంచాయతీలు చేస్తూ అక్రమార్జనకు అలవాటుపడ్డారు. తమ మాట వినకపోతే తప్పుడు కేసులు నమోదు చేయడానికి కూడా వెనకాడటం లేదు. అవినీతిలో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ముందువరుసలో ఉంది. ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి గౌతమ్ సవాంగ్‌ను మరిపిస్తున్నారు. రాజేంద్రనాథ్ రెడ్డి రాజును మించి రాజభక్తి ప్రదర్శిస్తున్నారు.

రాష్ట్రంలో ఎంత పెద్ద సంఘటనలు జరిగినా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాని, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి గాని, హోంమంత్రి తానేటి వనిత గాని స్పందించిన దాఖలాలు లేవు. అన్నింటికి సకల శాఖ మంత్రి సజ్జలే సమాధానం చెబుతున్నారు. సీఐడీ అధికారి సంజయ్ ప్రవర్తన చూసి అందరూ విస్తుపోతున్నారు. ప్రెస్ మీట్లలో ఆయన మాట్లాడు తున్న తీరు వైసీపీ నాయకులను మించిపోయినట్లుగా ఉంది. విధి నిర్వహణలో పోలీసుల అసమర్థత, చేతగా నితనం కారణంగా నమోదైన కేసుల్లో కనీసం 50 శాతానికి కూడా శిక్షలు పడటం లేదు. నేర నియంత్రణలో అడుగడుగునా పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రతిపక్షాలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే ఫిర్యాదుచేసినప్పటికీ పోలీసులు పట్టించుకున్న పాపానపోలేదు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే మాత్రం అన్ని రకాల సెక్షన్లతో కేసులు పెట్టి వేధిస్తున్నారు. కొందరు పోలీసు అధికారుల తీరు బాగా శృతి మించింది. అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారు. కొంతమంది పోలీసు అధికారులు మీసాలు మెలేస్తూ, తొడలు కొడుతూ రెచ్చిపోతున్నారు. శ్రీకాళహస్తి సీఐ అంజూ యాదవ్ టీడీపీ, జనసేన నేతలను నానా దుర్భాషలాడుతూ భౌతికదాడికి దిగారు. మరో కేసులో ఓ హోటల్ ముందు నిల్చొని సెల్ ఫోన్‌లో వీడియో తీస్తూ తొడకొట్టారు. కదిరి పట్టణ సీఐ మధు మీసం మెలేస్తూ తెలుగుదేశం నేతలకు సవాల్ విసిరారు. తాడిపత్రి డీఎస్పీ చైతన్య స్థానిక టీడీపీ నేతలపై జులుం ప్రదర్శించి సవాళ్లు విసిరారు. గతంలో సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులే ఈ విధంగా వ్యవహరించేవారు. ఇప్పుడు పోలీసు ఉన్నతాధికారులు సైతం తామేమీ తక్కువ తినలేదని ఇంతకంటే ఎక్కువే రెచ్చిపోతున్నారు.

కుప్పంలో వైసీపీ నాయకులు చేసిన అరాచకం, విధ్వంసం పోలీసులకు కనిపించలేదు. చంద్రబాబు ను అడ్డుకుని రాళ్లు విసురుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? చంద్రబాబు నివాసం ఉంటున్న ఇంటి గేటుకు తాళ్లు కట్టి బయటకు రాకుండా నిర్బంధించారు. రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయిపై వైసీపీ నాయకులు రాళ్లు, చెప్పులతో దాడి చేస్తే దాన్ని కూడా పోలీసులు సమర్థించుకున్నారు. రాజధాని అమరావతి రైతుల పాదయాత్రకు కూడా అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. రైతులను, మహిళలను నిర్బంధించి వేలాదిమందిపై అక్రమ కేసులు పెట్టారు. చంద్రబాబు విశాఖ వెళితే విమానాశ్రయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయనను అడ్డుకొని కోడిగుడ్లతో, టమోటాలతో దాడులకు దిగినా చర్యలు శూన్యం. అంగళ్లలో చంద్రబాబు, టీడీపీ నేతలపైనే దాడిచేసి తిరిగి ఆయనపైనే హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పవన్ కల్యాణ్ ను సైతం విశాఖలో అడ్డుకుని ఇబ్బందులకు గురిచేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడి జరిగితే ఇంతవరకు కేసే నమోదుచేయలేదు.

నాలుగున్నరేళ్లుగా పాలకపక్షం అనైతికంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు, సుప్రీంకోర్టులు తీవ్రంగా మందలించినప్పటికీ వారిలో మార్పు మాత్రం కనిపించడం లేదు. అణచివేతలు, నిర్బంధాలు ఇంకెంతకాలం? ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం ప్రతిపక్షాల బాధ్యతని పోలీసులు గుర్తించాలి. జనహితం కాంక్షించే వారిపై వివేకం, విచక్షణ లేకుండా వారి పర్యటనలను అడ్డుకోవడం, అక్రమ కేసులు పెట్టి వారి గొంతునొక్కడం ప్రజాస్వామ్యం కాదు. ప్రజలకు, ప్రతిపక్షాలకు రక్షణ కల్పించడంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ప్రజాస్వా మ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రజల హక్కును, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉంది. ఇప్పటికైనా తీరు మార్చుకుని చట్టబద్ధంగా వ్యవహరించాలి. నిరంకుశ విధానాలకు స్వస్తి పలకాలి. నిర్బంధాలు శృతిమించితే ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. అది శాంతిభద్రతలకు మరింత విఘాతం కలిగిస్తుంది.

---

టీడీపీలో చేరిన మైదుకూరు నియోజకవర్గ వైసీపీ నేతలు

## శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 70 కుటుంబాలు



మైదుకూరు (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ నుంచి వలసలు కొనసాగుతున్నాయి. వైసీపీలో నాయకుల ఒత్తిళ్లు తట్టుకోలేక చాలామంది నాయకులు పార్టీకి వీడ్కోలు పలుకుతున్నారు. వైసీపీ నాయకులు కూడా ఇష్టానురీతిలో వ్యవహరించడం అలానే వారి పెత్తనాన్ని భరించలేక పార్టీలో చీలికలు మొదలయ్యాయి. ముఖ్యంగా వైఎస్ అర్ జిల్లాలో కూడా వైసీపీ నాయకుల ఒత్తిళ్లు తట్టుకోలేక చాలామంది తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. జిల్లాలోని మైదుకూరు మండలం శివపురం గ్రామంలో వైసీపీ వర్గానికి చెందిన సర్పంచ్ కొండా భాస్కర్ రెడ్డి సోమవారం మైదుకూరు నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లెలల్లె లింగారెడ్డి రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కొండా భాస్కర్ రెడ్డితో పాటు ఆయన వర్గానికి చెందిన 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ నాయకులు వేధింపులకు పాల్పడుతుండటంతో వైసీపీ వర్గానికి చెందిన వారు టీడీపీలో చేరుతున్నారని అన్నారు.

---

## చంద్రబాబు అరెస్టుపై ఆందోళన... టీడీపీ సీనియర్ కార్యకర్త గుండెపోటుతో మృతి



శ్రీసత్యసాయి జిల్లా (చైతన్యరథం): స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టయి జైలులోనే ఉండటంతో మనస్థాపానికి గురై ఆందోళనలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బుడాన్ సాబ్ గుండెపోటుతో మృతి చెందాడు. శ్రీసత్య సాయి జిల్లా తనకల్లు మండలం కొర్తికోటకు చెందిన బుడాన్ సాబ్ టీడీపీ వీరాభిమాని. పార్టీ అధినేతను కుట్రపూరితంగా అరెస్టు చేసి15 రోజులు దాటినా జైలులోనే ఉండటాన్ని జీర్ణించుకోలేని బుడాన్ సాబ్ ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు తనకల్లు అసుపత్రికి తరలించారు. కానీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బుడాన్ సాబ్ మృతి విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కందికుంట వెంకట ప్రసాద్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. మృతుడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. బుడాన్ సాబ్ మృతి పార్టీకి తీరని లోటు అని నాయకులు అన్నారు.

---

ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే కేసులు పెట్టడమా?

## గిరిజనలకు అన్యాయం చేస్తున్నవారిపై నా పోరాటం ఆగదు

### 41ఏ నోటీసులకు స్పందించిన టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. ధారు నాయక్

పార్వతీపురం (చైతన్యరథం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరకి అభివృద్ధి చేయటం చేతకాదని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూస్తున్నారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి రాజన్నదొర చేస్తున్న అక్రమాలను నిరూపించడానికి సిద్ధమని ధారు నాయక్ సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో ధారు నాయక్ పై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసింది. పార్వతీపురం, మన్యం జిల్లా సాలూరు పోలీసులు ఇచ్చిన 41ఏ నోటీసులను అందుకున్న ధారు నాయక్ సోమవారం పార్వతీపురం స్టేషన్ కు వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ, గురుకుల విద్యాలయాల



సంస్థ, ట్రైకార్ వంటి స్వయం ప్రతిపత్తి సంస్థలను తన అవినీతి అక్రమాలకు రాజన్నదొర అడ్డాగా మార్చుకున్నారని ఆరోపించారు. గిరిజన విద్యాలయాల్లో అవసరాలకు తగ్గట్టు బడ్జెట్ కేటాయించకుండా, గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా రాష్ట్ర మంత్రిగా కాకుండా, తన నియోజకవర్గానికి పరిమితమై, తన పేషీ అధికారుల ద్వారా గిరిజన సంక్షేమ శాఖలో దారుణమైన అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. గిరిజనుల కోసం టీడీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన అనంతరం 16 సంక్షేమ పథకాలను రద్దు చేయడం ఇది దుర్మార్గపు చర్య కాదా? అని ధారు నాయక్ ప్రశ్నించారు. ఒంగోలులో ఓ గిరిజన యువకుడు నవీన్ ని నోట్లో మూత్రం పోసి హింసిస్తే మాట్లాడలేదని, 16 సంక్షేమ పథకాలు రద్దు చేస్తే ఉపముఖ్యమంత్రి ఎందుకు స్పందిచలేదన్నారు. ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని, రాజన్న దొర పెట్టిన కేసులపై భయపడే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టిన తాము మాత్రం గిరిజనలకు అండగా పోరటం చేస్తామన్నారు.

చైతన్యరథం

జగన్ జీవితకాలం ప్రయత్నించినా ..

# చంద్రబాబుకి మరక అంటించలేరు

- అక్రమ కేసులు, అరెస్టులతో ఓటమిని తప్పించుకోలేవు జగన్
- చిలకలూరిపేటలో 13వ రోజు టీడీపీ రిలే నిరాహార దీక్షలు



చిలకలూరిపేట (చైతన్యరథం): అబద్ధాన్ని వందసార్లు కాదు వెయ్యిసార్లు అరిచి చెప్పినా అది నిజం కాదు కాలేదని.. చంద్రబాబుకి అవినీతి మరక అంటించాలనే జగన్ కుతంత్రాలు ఎప్పటికీ ఫలించవని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అక్రమ కేసులు, అరెస్టులతో ఓటమి నుంచి జగన్ తప్పించుకోలేరని అభిప్రాయపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని అవినీతి చక్రవర్తిగా కొత్త రికార్డులు సృష్టించిన జగన్, ఆ బురదను అందరిపై కుమ్మరించాలి చూస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ కక్షతో ముందు అరెస్టు చేసి తర్వాత జరగని అవినీతిపై, లేని ఆధారాలు వెతుక్కుంటున్న కేసు దేశ చరిత్రలో బహుశా ఇదే మొదటిది కావొచ్చని ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరాయి. సోమవారం గణపవరం గ్రామానికి చెందిన మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని, తప్పుడు కేసుల నుంచి త్వరగా బయటకు రావాలని అకాంక్షిస్తూ మహిళలు గీతా పారాయణం చదివారు.

అక్రమ అరెస్టు, కేసుల నుంచి విముక్తి కలగాలని పూజలు చేశారు. టీడీపీ దీక్షా శిబిరానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘీభావం తెలిపి పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... తమ నాయకుడి అరెస్టు ముమ్మాటికీ అక్రమమేనని అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన రోజు నుంచి ఆయనకు మద్దతుగా రోజు రోజుకీ ఉధృతం అవుతున్న ప్రజల ఆందోళనల్ని చూసైనా జగన్ తన బుద్ధి మార్చుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. చంద్రబాబు ప్రజల్లో తిరిగితే వచ్చే ఎన్నికల్లో గెలవలేమనే భయంతోనే వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు.

## వేమూరులో జరిగిన బాబుతో నేను- రిలే నిరాహార దీక్ష



- సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు

వేమూరు (చైతన్యరథం): నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 13వ రోజు వేమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో"బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం 13వ రోజు లో భాగంగా బాబు తో నేను రిలే నిరాహార దీక్ష లో వేమూరు నియోజకవర్గం, నాయకులు, యువత, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు సంఘీ భావం తెలిపారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం జరిగిన ఈ కార్యక్రమంలో దీక్షకు మద్దత్తుగా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,జనసేన నాయకులు,ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి డైరెక్షన్లో నడుస్తున్న సీఐడీ

- లేని స్కామ్ ను సీఐడీ అధికారులు సృష్టించారు
- నిజం తేలిన రోజు.. అందరి లెక్కలు తేలుతాయి
- ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): సీఐడీ తనకున్న పరిధి మేరకు నడవటం లేదని.. సీఎం జగన్ రెడ్డి డైరెక్షన్ లో ఆయన చెప్పినట్టు నడుస్తోందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ.. ధర్మవరంలో 13వ రోజు కూడా రిలే దీక్షలు కొనసాగాయి. యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ దీక్షల్లో పాల్గొన్నారు. శ్రీరామ్ వారిని కలసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రంలో 2లక్షల 13వేల మందికి శిక్షణ ఇచ్చి.. వారు ఉద్యోగాలు సాధించేందుకు తోడ్పాటునందిస్తే.. ఇవాళ అందులో తప్పులు వెతుకుతున్నారన్నారు.

అసలు ఇందులో ఎలాంటి తప్పిదాలు జరగలేదని.. గతంలో హైకోర్టు చెప్పిన అంశాన్నిగుర్తు చేశారు. గతంలో అరెస్ట్ చేసిన వారికి కూడా బెయిల్ మంజూరు చేసిందన్నారు. గతంలో సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. తన వాటా 10శాతం మేరకు 370కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిన అంశాన్ని ప్రస్తావించారు. ఇందులో ప్రతి రూపాయికి లెక్క ఉందని.. కానీ వాటిని పట్టించుకోకుండా చంద్రబాబు చెబితేనే నిధులు విడుదల చేసినట్టు సీఐడీ వారు కేసులు నమోదుచేశారన్నారు. అదే నిజమైతే అప్పట్లో అధికారిగా ఉన్న ప్రేమ చంద్రారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేసి విచారించలేదన్నారు. ఏ అధికారి కూడా చంద్రబాబు చెబితేనే డబ్బులు ఇచ్చామని చెప్పలేదన్నారు. కానీ లేని అంశాలు చంద్రబాబుకు ఆపాదించారని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అబద్దాలు రాజ్యమేలవచ్చని.. కానీ ఏదో ఒక రోజు నిజం బయటకొస్తుందని.. అప్పుడు అందరి లెక్కులు తేలుతాయమని శ్రీరామ్ అన్నారు..

సుదర్శనయాగంతో..

## రాక్షస సంహారం తప్పదు : కోటంరెడ్డి



- శ్రీమహావిష్ణువే చంద్రబాబును కాపాడతాడు
- అధినేత విడుదల అవుతారన్న : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): మాజీముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ... నెల్లూరులో టీడీపీ నాయకులు మహాజ్వాలా లక్ష్మీ నృశింహ సుదర్శన మహాయాగం చేపట్టారు. నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ సూచనల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. యాగం కోసం ప్రత్యేకంగా యజ్ఞవాటికను సిద్ధం చేసిన పండితులు చంద్రబాబు గోత్ర నామాలతో ముందుగా అర్చనలు చేశారు. గణపతి పూజ అనంతరం మంత్రయుక్తంగా సుదర్శన మహాయాగం చేసి పూర్ణాహుతి నిర్వహించారు. రాక్షస సంహారం కోసం శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రాన్ని వినియోగించారు. అంతటి మహత్తు కలిగిన ఈ యాగంతో ఏపీలో రాక్షస పాలన అంతం కావాలని, ఏ తప్పు చేయని చంద్రబాబునాయుడు నిర్దోషిగా విడుదల కావాలని టీడీపీ నేతలు జ్వాలా లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నారు. టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... మాట్లాడుతూ సుదర్శనయాగం ఫలితాన్ని ప్రజలు త్వరలోనే చూస్తారని పేర్కొన్నారు. మహాశక్తివంతమైన ఈ యాగం ద్వారా చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదలవుతారని ఆశాభావం వ్యక్తపరిచారు. ఏపీలో రాక్షస పాలన అంతమయ్యే రోజు దగ్గరలోనే ఉందందన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడిని ప్రజలు మళ్ళీ సీఎంగా చూస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక అనురాధ, ముప్పాళ్ల విజేత రెడ్డి,ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, మామిడల మధు, ధర్మవరపు సుబ్బారావు, ప్రశాంత్ కుమార్,కపిల్ శ్రీనివాసులు, అజయ్ రెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన నిరసనలలో బాగంగా చిత్రావతి నదిలో జలదీక్ష నిర్వహిం చిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ నాయకులు.

# చంద్రబాబు విడుదల కోసం ..
# ప్రత్యేక పూజల్లో టీడీపీ నియోజకవర్గ తెలుగు మహిళ నేతలు




కందుకూరు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో.. కందుకూరు పట్టణంలోని శివాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయులు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం మహిళా నేతలందరూ నల్ల బెలూన్లతో, నినాదాలు చేసుకుంటూ గుణంకట్ట మీదగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, పామూరు బస్టాండ్, పామురు రోడ్ జంక్షన్ మీదుగా నినాదాలతో పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఆఫీస్ వద్ద జరుగుతున్న 12వ రోజు నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహర దీక్ష లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వా కార్యదర్శి డాక్టర్ దివి శివరాం , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య పాల్గొన్నారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి వచ్చిన మహిళ నేతలు, పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అన్ని మండలాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీసురాజ్యం నడుస్తుంది

- ప్రాథమిక హక్కులు హరించేస్తున్నారు
- శాంతియుత నిరసనలను సైతం అడ్డుకోవడం దుర్మార్గం
- విజయవాడ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఉమ్మడి కృష్ణా జిల్లా నేతలు





విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్వర్యంలో విజయవాడ ధర్నాచౌక్‌లో శాంతియుతంగా నిరాహారదీక్ష చేపట్టేందుకు వీలుగా పోలీస్ కమిషనర్ అనుమతి తిరస్కరించడాన్ని ఖండిస్తూ సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, కొనకళ్ల నారాయణరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర తదితరులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో **ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ....** రాష్ట్రంలో పోలీసు రాజ్యంగా తయారైందని, ఎక్కడా ప్రజాస్వామ్య రాజ్యం లేదన్నారు. పౌర హక్కులు హరించబడుతున్నాయని, రాజ్యాంగపు ప్రాథమిక హక్కులు ప్రజలకు కల్పించారో, రాజకీయ పార్టీలకు నిరసనలు తెలుపుకోవడానికి రాజ్యాంగపర హక్కుల్ని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హరించివేస్తుందని విమర్శించారు.

**కృష్ణా జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ....** పార్టీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబును తన అధికారాన్ని ఉపయోగించి, కోర్టులను తప్పుదారి పట్టించి అబద్ధపు కేసులు బనాయించి జైల్లో పెట్టడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ టీడీపీ శ్రేణులు శాంతియుతంగా చేపట్టిన నిరసన దీక్షలను సైతం పోలీసులు అడ్డుకోవడం, రిలే దీక్షలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. టీడీపీ నేతల గొంతునొక్కే ప్రయత్నం జగన్ చేస్తున్నారని, అరెస్టులు చేసి కార్యకర్తలను నిర్బంధించి జైల్లో పెట్టి ప్రజాస్వామ్యాన్ని గొంతునొక్కే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. టీడీపీ హయాంలో ప్రతిపక్ష పార్టీలు చేపట్టిన ఉద్యమాలకు, యాత్రలకు నాడు అన్ని అనుమతులు ఇవ్వడం జరిగిందని, నేడు టీడీపీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా అందుకు నిర్బంధించటం బాధాకరమన్నారు. టీడీపీ కార్యకర్తలపై 307 కేసులు బనాయిస్తున్నారని, పోలీసుల తీరుపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

**మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్రలు మాట్లాడుతూ...** నాయకులందరిని బయటకు రాకుండా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం దారుణమన్నారు. జీవో నెం.1 హైకోర్టు కొట్టివేసిందని చాలా స్పష్టంగా కోర్టు తీర్పులున్నాయి, అర్టికల్ 19,20,21 మొత్తాన్ని రాజ్యాంగ ఉల్లంఘనకి పోలీసు యంత్రాంగం పాల్పడుతోంది, ఈ పోలీసు కమిషనర్ సజ్జల రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో పనిచేస్తున్నాడని అన్నారు. వైసీపీ సభలకు, ర్యాలీలకు అనుమతిస్తున్న పోలీసులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులపై ఆంక్షలు విధించడం దారుణమన్నారు. ఈ నెల 29వ తేదిన సీఎం జగన్ వన్ టౌన్ లో నిర్వహించే కార్యక్రమానికి 50వేల మందిని సమీకరించాలని సజ్జల స్థానిక ఎమ్మెల్యేలకు సూచించారని వారికి లేని ఇబ్బందులు మాకు ఎలా వర్తిస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏం చెబుతుంది? రాజ్యాంగం ఏ చెబుతుంది? కొంతమంది అధికారులు జగన్ రెడ్డి మెప్పుకోసం పనిచేయబట్టే నేడు ఈ పరిస్థితి దాపరించిందన్నారు.

రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని, చంద్రబాబుకు మద్దతుగా ఐటీ ఉద్యోగులు హైదరాబాద్ నుంచి రాజమండ్రి వస్తుంటే పాకిస్తాన్ బోర్డర్ లో కూడా లేనంత సెక్యూరిటీని ఆంధ్రా బోర్డర్‌లోని గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద ఉంచడం దారుణమన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను పరిశీలించిన నేతలు అనంతరం సిద్దార్థ కాలేజీ సెంటర్‌లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను నేతలు పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల మంది పిల్లలు శిక్షణ పొంది, లక్ష మందికి ఉద్యోగాలొచ్చాయని, ఎటువంటి ఆధరాల్లేకుండా దుర్మార్గంతో, దురుద్దేశంతో కట్టడి చేసి 17 రోజులుగా రాజమండ్రి జైలులో నిర్బంధించారని అన్నారు. ఈ కేసులకు భయపడేది లేదని, ఈ కేసుల నుంచి చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీలు కమ్మిలి విఠల్, వైవీబీ రాజేంద్రప్రసాద్‌లు, పామర్రు ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా, రాష్ట్ర పార్టీ నాయకులు బుద్దా వెంకన్న, కె.నాగుల్ మీరా, కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పార్టీ కార్యదర్శులు కొత్త నాగేంద్రకుమార్, నవనీతం సాంబశివరావులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం

**- టీయన్‌టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్**



విజయవాడ (చైతన్యరథం): అంగన్వాడీలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి లేదని టీయన్ టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. వేతనాల పెంపు సహా మినీ అంగన్వాడీ వ్యవస్థ రద్దు... అధికారుల వేధింపులు తగ్గించాలనే డిమాండ్లతో చేపట్టిన చలో విజయవాడ కు పరుచూరి ప్రసాద్ సంఘీభావం తెలియజేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఆయనను పోలీసులు అరెస్టు చేసి నున్న స్టేషన్ కు తరలించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు బూటకపు హామీ ఇచ్చిన జగన్... హామీలను విస్మరించారని అన్నారు. శాంతియుత నిరసన చేపట్టిన వారిని అరెస్ట చేయాన్ని ప్రసాద్ ఖండించారు. తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగులు, కార్మికులు, ప్రతిపక్షాల గొంతు నొక్కడమే జగన్ రెడ్డి ప్రభుత్వం పనిగాపెట్టుకుందని, ఈ నిరంకుశ వైఖరిని తాము ఖండిస్తున్నామని, అరెస్టు చేసిన అంగన్వాడీలను వెంటనే విడుదల చేయాలని పరుచూరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా..మేము సైతం

**- మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు**

ఉదయగిరి (చైతన్యరథం): జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్, అరెస్ట్ కు నిరసనగా.. బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అని ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కలిగిరి పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు అధ్వర్యంలో జరిగే రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా 13వ రోజు ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వింజమూరు మండలం ,టీఎన్‌ఎస్ఎఫ్ నాయకులు ముఖ్య నాయకులు, నియోజకవర్గం లోని కార్యాకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం



**- అధారాలు లేకుండా చంద్రబాబు అరెస్టు చేయడం దుర్మార్గం**

**- గుంటూరులో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నన్నపనేని రాజకుమారి**

గుంటూరు (చైతన్యరథం): ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని... అటువంటి పార్టీ జగన్ రెడ్డి అనే నియంతకు భయపడుతుందా? అని టీడీపీ సీనియర్ నేత, మాజీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి వ్యాఖ్యానించారు. టీడీపీ అక్రమ అరెస్టును నిరసిస్తూ గుంటూరు నల్లపాడు రోడ్డులో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో అమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ... అధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించి జగన్ ప్రభుత్వం పైసాచిక ఆనందం పొందుతుందన్నారు. తన భర్తను చూడాలని చంద్రబాబు భార్య నారా భువనేశ్వరీ ములాఖత్ కోరితే పోలీసులు నిరాకారించడం దుర్మార్గమన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన సిల్క్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా నేడు దేశ, విదేశాల్లో వేలాది మంది యువతకు మంచిస్థాయిలో ఉద్యోగాలు లభించాయని, నాడు శిక్షణ పొందిన యువత సైతం ముందుకు వచ్చి చంద్రబాబుకు మద్దుతుగా నిలస్తున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, నిత్యం దాడులు, అరాచకాలతో వ్యవస్థలను సర్వనాశనం చేసిందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కిపోయిందని, సైకో పోయి సైకిల్ పాలన వస్తనే రాష్ట్రం తిరిగి బాగుపడుతుందన్నారు. అధారాలు లేని కేసులో చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని అమె డిమాండ్ చేశారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి మెప్పు కోసం వైసీపీ నాయకులు మీడియా ముందుక వచ్చి అవాకులు చవాకులు పేలుతున్నారని, అధారాలు లేని ఈ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. సిల్క్ డెవలప్మెంట్ కేసులో నాటి అధికారులైన ప్రేమ్ చంద్రారెడ్డి, అజయ్ కళ్ళం రెడ్డిని ఎందుకు సీఐడీ విచారించడం లేదో చెప్పాలన్నారు.

వ్యవస్థలను డబ్బుతో మేనేజ్ చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోవెలమూడి రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో అన్నాబత్తుని జయలక్ష్మి , సింహాద్రి కనకాచారి, అప్పారావు యాదవ్,కసుకుర్తి హనుమంత రావు, నల్లూరి శ్రీనివాస్,రవికుమార్, షేక్ వలి,యస్.శివ,కే. శివాజీ, కొండలు, ప్రసాద్, వెంకట్ రెడ్డి, చిట్టిబాబు, బ్రహ్మం, మధవ్ రావు, సుధాకర్,శ్రీనివాస్, బాషా,శ్రీను, దుర్గా ప్రసాద్, గోపాల్, పోలమ్మ, పద్మ రెడ్డి, రమాదేవి,ఇలియాస్, కొండల్ రావు, మనోహర్, మాల్యాద్రి, జనసేన సీతారామయ్య,రామినీడు, ప్రసాద్, సుఖవాసి శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాస్, సుబ్బారావు,దాసరి జ్యోతి,జ్యోతి, లాల్ వజీర్,నిమ్మల శేషయ్య, అడకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్ వల్లనే యువతకు మంచి అవకాశాలు

- జగన్‌కు అక్షరం విలువ తెలియదు కాబట్టే అరాచకాలు చేస్తున్నాడు
- స్కిల్ విద్యార్థుల నిరసన దీక్షలో గద్దె అనురాధ




**విజయవాడ పశ్చిమ (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడి విజన్ వల్లనే యువత తమలోని నైపుణ్యాలను పెంచుకుని పొరుగు రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నత జీవితాలను, అనుభవించగలుగుతున్నారని కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి అక్షరం విలువ తెలియదని.. అందువల్లనే ఈ విధంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషా రాణి అధ్యక్షత వహించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో ఆటోనగర్లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్ కు నిరసనగా స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థులు సోమవారం నిరసన దీక్ష చేశారు.

కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ.. పాలన తెలియని ముఖ్యమంత్రి, మంత్రులు అసెంబ్లీలో ప్రజలను, నాయకులను అవహేళన చేస్తున్నారన్నారు. అక్షరం విలువ తెలియని వారికి పరిపాలన గురించి కూడా తెలియదన్నారు. చంద్రబాబు నాయుడు వయస్సు, అనుభవం, మాజీ ముఖ్యమంత్రి అనే విలువ కూడా ఇవ్వకుండా వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధికి సైతం విలువ ఇవ్వడం లేదన్నారు. చంద్రబాబునాయుడు హయంలో ఏర్పాటు చేసిన స్కిల్ సెంటర్లల్లో శిక్షణ తీసుకుని ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. ఒక్క మన రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణాతో పాటుగా అమెరికా, రష్యా, కెనడా వంటి పొరుగు దేశాల్లో కూడా తెలుగు విద్యార్థులు స్థిరపడ్డారు అంటే అది చంద్రబాబు నాయుడు గొప్ప తనమేనని చెప్పారు. చంద్రబాబునాయుడు పెట్టిన ఇంజనీరింగ్ కళాశాల, స్కిల్ సెంటర్ల ద్వారా శిక్షణ పొంది నేడు వివిధ దేశాల్లో ఉన్నత స్థానాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత ఉన్నారన్నారు. 37 అవినీతి కేసుల్లో 43 వేల కోట్ల రూపాయలను ఈడీ అటాచ్ చేసి 10 సంవత్సరాలు బెయిల్ పై ఉన్న జగన్మోహన్ రెడ్డి నేడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి అఖండ మెజార్టీని ఇచ్చి చంద్రబాబు నాయుడిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అడగడంతో జగన్‌కు ప్రజలు ఓట్లు వేసి యమపాశాన్ని తగిలించుకున్నామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. ఇక జన్మలో జగన్ కు మళ్ళీ ఓటు వేయమని ప్రజలు అంటున్నారన్నారు. చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసి 14 రోజులు అవుతుందని, ఇప్పటికి సీఐడి వారు ఒక్క సాక్ష్యాన్ని కూడా చూపలేదన్నారు. స్కిల్ కేసులో ఏ ఆధారాలు లేకపోవడం వల్ల బెయిల్ రాకుండా చేయడానికి సీఐడి అధికారులు ఇప్పుడు అమరావతి రింగ్ రోడ్డు కేసు అంటూన్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ఒకొక్కటిగా తెలుసుకుని ఇప్పుడిప్పుడే మేధావులు, ప్రజలు బయటకు వస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్మోహన్రెడ్డి అమలు చేస్తున్నాడని చెప్పారు. అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావాలంటే మళ్ళీ చంద్రబాబునాయుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి రావాలన్నారు.

సమాన ఇన్స్టిట్యూట్ అఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కళాశాల అధినేత సమాన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ వల్లనే వేరు ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులను నేడు తక్కువ వ్యయంతో యువత చదువగలుగుతున్నారని చెప్పారు. నేషనల్ ఇనిసిట్యూట్ అఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని చంద్రబాబునాయుడు ఢిల్లీ నుంచి హైదరాబాద్కు తీసుకు వచ్చి కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీనివల్లనే తనతో పాటుగా చాలా మంది మహిళలు ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో రాణించగలుగుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ వల్లనే అధి సాధ్యమైందన్నారు. చంద్రబాబునాయుడు విజన్ వల్లనే తన లాంటి మహిళలు బయటకు వచ్చి చాలా మంది మహిళలకు ఉపాధి కల్పించగలుగుతున్నారని అన్నారు. ఐటీతో పాటుగా డిజైన్ రంగాన్ని కూడా అభివృద్ధి చెందాలని అప్పుడే మరింత మందికి ఉపాధి కల్పించ్చునని అన్నారు. చంద్రబాబునాయుడు మరో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉంటే విజయవాడకు నేషనల్ ఇనిసిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) తీసుకువచ్చే వారని అన్నారు.

రాధా రంగా మిత్ర మండలి సభ్యులు ముక్కపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం చేసిన అరాచకాలు, అక్రమాల గురించి మహిళలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రచారం చేయాలన్నారు. త్వరలోనే చంద్రబాబు బయటకు వచ్చిన తర్వాత జగన్కు ఇవ్వాల్సిన విధంగా అన్ని ఇస్తాదని చెప్పారు. చంద్రబాబునాయుడు జైలు నుంచి త్వరలోనే బయటకు వస్తారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానం వల్ల తెలుగుదేశం పార్టీకి మంచి హైక్ ఇచ్చారని చెప్పారు. పవన్ కళ్యాణ్ ద్వారా టీడీపీకి మద్దతు ఇస్తున్నామని చెప్పారు. ప్రతిఇంటికి వెళ్ళి ఓట్ల పరిశీలనతో పాటుగా చంద్రబాబునాయుడికి చేసిన అక్రమాల గురించి మహిళలు వివరించాల న్నారు. జగన్ ను ఇంటికి పంపేదాకా విశ్రమించ కూడదని చెప్పారు. పేదలను అభివృద్ధి చేయడం, అమరావతి రాజధానిని అభివృద్ధి చేయడమే. చంద్రబాబు నాయుడు దగ్గర నుంచి పవన్ కళ్యాణ్ తీసుకున్న ప్యాకేజ్ అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, రాయి రంగమ్మ, వేముల దుర్గారావు, మాదాల చిన్న తల్లి, కోలసాని నాగమణి, ఈశ్వర్ పెరేపి, చలసాని రమణ, పడమట సతీష్ చంద్ర, కొక్కెర తిరుపతయ్య, రాధారపు యల్లబాబు, సుగసాని రత్నశ్రీ, రాజమహంతి రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ నెల్లూరులో అఖండ జ్యోతి

దైవానుగ్రహం కోసం ప్రత్యేక పూజలు చేపట్టిన ధర్మవరం సుబ్బారావు

**నెల్లూరు (చైతన్యరథం):** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నుంచి విముక్తి కలగాలని కోరుతూ నెల్లూరు నగరంలోని సంతపేట శివాలయంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో అఖండ జ్యోతిని వెలిగించారు. ఆధారాలు లేని కేసులో ప్రభుత్వం చంద్రబాబును ఇరికించిందని, ఈ కేసు నుంచి ఆయన వెంటనే విడుదల కావాలని... అందుకు అ దైవానుగ్రహం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సైకో పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, టీడీపీ అధినేత చంద్రబాబుపై కక్ష పూరితంగా పెట్టిన కేసు నుంచి ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. 10ఏళ్ల నుంచి బెయిల్ పై ఉన్న జగన్‌రెడ్డి... వ్యవస్థలను మేనేజ్ చేస్తూ స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన చంద్రబాబు నేడు జైలులో ఉండటం బాధాకరమన్నారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్, కల్వకుంటబాస్కర్ , మన్నార్ స్వామి, సరోజనమ్మ, వజ్రావతమ్మ, కోటపాటి రాజ, పూంగవనం శివ, గురు ప్రసాద్, బాలచంద్ర, క్రిష్ణ, అర్కాట్ శ్రీనివాసులు, సుదా, మునిశంకర్, మునికుమార్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి పతనం మొదలైంది

- మచ్చలేని మా నాయకుడు బయటకు వచ్చేవరకు మా పోరాటం ఆగదు
- గుడిబండ మండలంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**మడకశిర (చైతన్యరథం) :** గుడిబండ మండల కేంద్రంలో జరిగిన రిలే నిరాహారదీక్ష తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు కోసం అవసరమైతే నిరాహారదీక్షలే కాదు దేనికైనా సిద్ధమని మడకశిర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఈరన్న అన్నారు. గుడిబండ మండలంలో గల హనుమాన్ సినిమా థియేటర్ ఆవరణలో జరిగిన రిలే నిరాహారదీక్ష కు మద్దతుగా అర్ధ నగ్న ప్రదర్శన చేసిన నియోజకవర్గ నాయకులు, గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా సంఘాలు నేను సైతం బాబు కోసం రిలే నిరాహారదీక్షలో పలు రైతు సంఘాలు, జనసేన,సీపీఎం, సీపీఐ నాయకులు,ప్రజలు మద్దతు పలికారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో చంద్రబాబు ఎలాంటి తప్పిదం చేయలేదన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు వృత్తి, విద్య శిక్షణలు ఇచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే ఈ సైకో ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గర పడింది అని ఆయన మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ పాండురంగప్ప, లెజెండ్ సుధాకర్, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ మాజీ ఎంపీపీలు అదినారాయణ, అశ్వత్థామప్ప, పార్లమెంట్ అధికార ప్రతినిధి జయరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ డీలర్ అధ్యక్షుడు భోజన్న, మద్దలపల్లి మారెగౌడ్, మాజీ సర్పంచ్ మహా లింగప్ప, తిప్పేస్వామి, మాజీ మండల్ కన్వీనర్ రామాంజనే యులు, కెంచప్ప, కృష్ణప్ప, ఈశ్వరప్ప, రాంగోపాల్ రెడ్డి, గంగాధర్, మారెగౌడ్, నాగరాజు, వార్డ్ మెంబర్ ఉష, రాధమ్మ, సుజాత జ్యోతి అశ్విని గౌరమ్మ లక్ష్మీదేవి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యను...విద్యార్థులకు దూరం చెయ్యాలనే వైసీపీ దూరలోచన



- కుందుర్పిలోనే గురుకుల పాఠశాలను కొనసాగించాలని టీడీపీ డిమాండ్
- స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలుగు తమ్ముళ్ళ ధర్నా

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలను, గత తెలుగుదేశం ప్రభుత్వం స్థాపించింది. ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు. ఈ సౌకర్యాన్ని ఈ ప్రాంత విద్యార్థులకు దూరం చెయ్యాలనే, దురాలోచనతో, కక్ష్యగట్టిన వైసీపీ ప్రభుత్వం, స్థానిక గురుకుల పాఠశాలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కళ్యాణ దుర్గం నియోజకవర్గ, టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు సూచనల మేరకు, కుందుర్పి మండల టీడీపీ ఆధ్వర్యంలో కుందుర్పి తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట తెలుగు తమ్ముళ్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలపై మండిపడ్డారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేసారు. విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా దాదాపు అన్నిరంగాల్లోను వెనుకబడిన కుందుర్పిలోనే గురుకుల పాఠశాలను కొనసాగించాలని వారు డిమాండ్ చేసారు. కేవలం రాజకీయ పరమైన కక్ష్యతోనే.. వైసీపీ ప్రభుత్వం పాఠశాలను తరలించా డనికి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేసారు. ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఎటువంటి కారణాలు లేకుండా కొంతమంది ప్రభుత్వ అధికారులు ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులతో కుమ్మక్క య్యి ఈ పాఠశాలను తరలించడానికి పూనుకున్నారని వారు ఆరోపించారు. కాగా ధర్నా విషయం తెలుసుకొన్న స్థానిక పోలీసులు హుటాహుటీన రెవిన్యూ కార్యాలయం వద్దకు చేరుకొని తెలుగు తమ్ముళ్లను నిశితంగా పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లోను కుందుర్పిలోనే గురుకుల పాఠశా లను కొనసాగించాలని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామి గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల, టీడీపీ అధ్యక్షులు జీ.ధనుంజయ, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద నరసింహప్ప, క్లస్టర్ ఇంచార్జ్ శివలింగప్ప, టీడీపీ మండల ప్రధానకార్యదర్శి బసాపురం నాగరాజు, రాష్ట్ర బీసీ సాధికార సమితి డైరెక్టర్ యర్రగుంట ఆనంద్, స్థానిక మాజీ వైస్ ఎంపీపీజీ.రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెట్టి హనుమంతరాయుడు, టీడీపీ నాయకులు మాయదార్లపల్లి రంగప్ప, తిప్పేస్వామి, శీగలపల్లి బాబు, కరిగానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు తిప్పేస్వామి, కరిగానపల్లి ఉపసర్పంచ్ నాగేంద్ర, కుందుర్పి గ్రామకమిటీ అధ్యక్షులు టీ .రంగనాథ్, మల్లా వెంకటేష్, మఠ్రిస్వామి, నారాయణప్ప, మూర్తి, జంబుగుంపల టీడీపీ ప్రధానకార్యదర్శి దురుగేష్, జిలాన్ భాష, మాజీ డీలర్ ఓబులేషప్ప, తిప్పేస్వామి యాదవ్, అప్పాజీపాళ్యం వెంకటేష్, మహంతపురం కురుబ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరసనల జోరు... అలుపెరగని పోరు



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ శ్రీకాకుళంలో సంతకం చేస్తున్న బాలుడు



పెడనలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ కార్యకర్తలు,నాయకులు



శ్రీశైలం నియోజకవర్గం బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఆందోళన చేపడుతున్న శ్రేణులు



అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ కడపలో ఆర్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు



కొడుమూరులో అర్ధనగ్నంగా ఆందోళన చేపడుతున్న టీడీపీ కార్యకర్తలు



కొవ్వూరులో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు



రాజమండ్రి రూరల్ బొమ్మూరులోని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



నిడదవోలులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



అనపర్తి రంగంపేటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న వారికి సంఘీభావం తెలియజేస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



ఎమ్మిగనూరులో రోడ్డుపై బైఠాయించిన కార్యకర్తలు



అధినేత అరెస్టుకు నిరసనగా కమలాపురంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెలుగు మహిళలు



ఆలూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



మైదుకూరులో పోస్టు కార్డుల ద్వారా ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



జమ్మలమడుగులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



నెల్లూరులో రాట్నం వడుకుతున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

# నిరసనల జోరు... అలుపెరగని పోరు

చైతన్యరథం


బాబుకు మద్దతుగా పత్తికొండలో రిలే నిరాహార దీక్ష చేపడుతూ కరపత్రాలు విడుదల చేస్తున్న చిత్రం


పుట్టపర్తిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


నందిగామలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న తంగిరాల సౌమ్య


టీడీపీ అధినేత చంద్రబాబు వెంటనే విడుదల కావాలని కోరుతూ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న శ్రేణులు


మార్కాపురంలో కళ్లకు గంతలు కట్టుకుని రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


కశింకోట మండలం, పేరంటాల పాలెం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న శ్రేణులు


గూడూరు నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు


అనంతపురంలో నిరసన ర్యాలీ చేపడుతున్న శ్రేణులు


పొన్నూరులో చంద్రబాబు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు


అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చంద్రగిరిలో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న పులివర్తి నాని


దెందులూరులో అధినేత చంద్రబాబుకు మద్దతుగా ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


సామర్లకోటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


సిల్క్ డెవలప్‌మెంట్ లోని వాస్తవాలు తెలియజేస్తూ ఎమ్మిగనూరులో క్రరపత్రాలు పంపిణీ చేస్తూ బీ.వీ



రాయచోటిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న రమేష్ కుమార్ రెడ్డి



ఏలూరులో కళ్లకు గంతలు కట్టుకుని ఆందోళన వ్యక్తం చేస్తున్న బడేటి చంటి తదితరులు

# నిరసనల జోరు... అలుపెరగని పోరు






విజయవాడలోని సిల్క్ డెవలెప్‌మెంట్ సెంటర్ ను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు



తిరువూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా మడుగులలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు




కదిరిలో చంద్రబాబుకు మద్దతుగా సంతకాలు చేస్తున్న చిత్రం



కోడూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



శృంగవరపు కోటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



వేమూరులో కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలుపుతున్న నక్కా ఆనందబాబు




నందికొట్కూరులో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో నిరసన



కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో యాగం నిర్వహిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివరెడ్డి



పెదకూరపాడులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్



రాజంపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



కందుకూరులో శ్రేణుల నిరసన



కుప్పంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



చిత్తూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



జీడీ నెల్లూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న న్యాయమూర్తులు

# నిరసనల జోరు... అలుపెరగని పోరు





నిగిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు




కురుపాం నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష



డోన్ లో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు



బాబుతో నేను సైతం అంటున్న గద్దె అనురాధ తదితరులు



మడకశిరలో అర్థనగ్నంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



పుట్టపర్తి టౌన్‌లో ఆందోళన చేపట్టిన శ్రేణులకు సంఘీభావం తెలియజేస్తున్న పల్లె రఘునాథ్ రెడ్డి




కళ్యాణదుర్గంలో నిరసన ర్యాలీ చేపట్టిన మాదినేని ఉమామహేశ్వరనాయుడు



పలమనేరులో అర్థనగ్నంగా నిరసనతెలుపుతున్న కార్యకర్తలు



కాకినాడ ప్రత్తిపాడులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు



విశాఖలోని గురుద్వారాసింగ్ లో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న గణబాబు తదితరులు



వెంకటగిరిలో సంతకాలు చేస్తున్న శ్రేణులు



ఆదోనిలో మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో మెడకు ఉరితాడు తగిలించుకుని నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు




ఉదయగిరిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



భీమిలిలో కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



పెనుకొండలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం తెలియజేస్తున్న సవితమ్మ

# నిరసనల జోరు... అలుపెరగని పోరు





పెనుకొండలో శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ చేపడుతున్న బీకే పార్థసారథి




పొన్నూరులో టీడీపీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష



మడకశిరిలో అగలి మండలంలో నిరసన ర్యాలీ చేపడుతున్న కార్యకర్తలు



మైలవరంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




బనగానెపల్లెలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీసీ ఇందిరా



చంద్రబాబు అక్రమ అరెస్టులో చోటుచేసుకున్న వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్న కార్యకర్తలు



స్కిల్ డెవలప్‌మెంట్‌పై వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తున్న కూన రవికుమార్ తదితరులు



జగ్గయ్యపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



నర్సీపట్నంలో కళ్లకు గంతలు కట్టుకుని బిందెలతో నీళ్లు తీసుకు వెళ్తూ నిరసన తెలుపుతున్న తెలుగు మహిళలు




నరసరావుపేటలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ కార్యకర్తలు




వినుకొండలో శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న జీవీ ఆంజనేయులు



విజయవాడలో కాగడాల ప్రదర్శన చేపట్టిన ప్రజలు



చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు గురించి ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న యనమల దివ్య



కాకినాడలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన మహిళా కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న వనమాడి



గుంతకల్లులో ఆర్. జితేంద్రరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు

# తెలంగాణ కమలదళంలో ఉత్సాహం..

## ఎన్నికల సమర శంఖం పూరించనున్న ప్రధాని మోడీ..

**ఢిల్లీ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. దీంతో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా పావులుకదుపుతోంది. దీనిలో భాగంగా వ్యూహాలకు పదును పెట్టిన బీజేపీ అధిష్టానం.. తెలంగాణ నేతలకు కీలక సూచనలు చేసింది. ఎన్నికలకు సమయం లేదని.. ఇక స్పీడును పెంచాలంటూ అధిష్టానం ఆదేశించింది. దీని ప్రకారమే భారతీయ జనతా పార్టీ నేతలు వరుస కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా, అగ్రనేతలు సైతం తెలంగాణ బాట పడుతూ ఎప్పటికప్పుడు కాషాయ పార్టీ నేతలను సమాయత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం హైదరాబాద్‌లో పర్యటించారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న అమిత్ షా.. నేతలతో భేటీ అయి ఎన్నికల కార్యచరణపై చర్చించారు. అంతేకాకుండా.. అధిష్టానం సూచనలను తప్పక పాటించాలని.. ఐకమత్యంతో ముందుకెళ్లాలని.. ఇకపై అగ్రనేతలంతా ఎప్పటికప్పుడు తెలంగాణలో పర్యటిస్తారని కూడా హామీ నిచ్చారు. అయితే, బీజేపీ వ్యూహంలో భాగంగా అగ్రనేతలంతా తెలంగాణకు క్యూకట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో.. ఏకంగా





ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం రంగంలోకి దిగుతున్నారు. అక్టోబరు 1న మహబూబ్ నగర్ వేదికగా ప్రధాని మోడీ ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపడంతో పాటు.. ఎన్నికలకు సిద్ధమయ్యేలా పలు సూచనలు చేయనున్నారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు సంబంధించి ఇప్పటికే టూర్ షెడ్యూల్ ఖరారు అయ్యింది.

అక్టోబర్ 1న శనివారం (శనివారం) మధ్యాహ్నం 12.30 గంటలకు మహబూబ్‌నగర్ పట్టణ శివార్లలోని భూత్‌పూర్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించి అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. మోడీ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ భారీ జనసమీకరణకు ప్లాన్ చేస్తోంది. అయితే, ప్రధాని మోడీ సభ ఎన్నికలకు ముందు కీలకం కానుంది. ఓ వైపు సభతో పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడం.. మరోవైపు నేతలకు కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే టార్గెట్‌గా ప్రధాని మోదీ ప్రసంగం ఉండే అవకాశం కనిపిస్తోంది. ప్రధాని మోదీ సభ తర్వాత బీజేపీ కూడా అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్టానం వెల్లడించే ఛాన్స్ ఉంది. ప్రధాని మోడీతోపాటు.. బీజేపీ అగ్రనేతలు హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా త్వరలో జరిగే సమావేశాల్లో పాల్గొననున్నారు. మోడీ సభ అనంతరం 17 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో, 119 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పార్టీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తోంది. వాస్తవానికి మొదట సెప్టెంబర్ 28, 29 తేదీల్లోనే ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటిస్తారని అందరూ భావించారు. కానీ అది వచ్చేనెలకు ఖరారు చేశారు. తొలుత అక్టోబరు 2న టూర్ ఖరారు చేసినా.. చివరికి షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేస్తూ ఒకటవ తేదీన మహబూబ్‌నగర్ సభలో పాల్గొంటారని తెలిపారు. పాలమూరులో ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా రాష్ట్ర నాయకత్వం కార్యాచరణ సిద్ధం చేస్తూ.. కమిటీలను సిద్ధం చేస్తోంది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను మోడీ సభకు తరలించేలా ప్లాన్ రచిస్తున్నారు.

## గడిచిన ఐదేళ్లలో 1.6 లక్షల మందికి కెనడా పౌరసత్వం

**న్యూఢిల్లీ:** కెనడా పౌరసత్వం తీసుకునే భారతీయుల సంఖ్య ఏటికేడు పెరిగిపోతున్నది. 2018 జనవరి నుంచి 2023 జూన్ నడుమ గడిచిన ఐదేళ్లలో ఏకంగా 1.6 లక్షల మంది భారతీయులు భారత పౌరసత్వం వదులుకుని కెనడా పౌరసత్వం తీసుకున్నారు. గత నెల భారత విదేశాంగ శాఖ వెల్లడించిన నివేదికలో ఈ వివరాలు ఉన్నాయి.

గత ఐదేళ్ల కాలంలో భారతీయులు ఎక్కువగా కెనడా పౌరసత్వం తీసుకుని వెళ్లిపోవడంతో ప్రవాస భారతీయులు అధిక ప్రాధాన్యం ఇస్తున్న డిస్టినేషన్ జాబితాలో కెనడా దేశం రెండో స్థానంలో నిలిచింది. అగ్ర రాజ్యం అమెరికా



ప్రథమ స్థానంలో ఉన్నది. ఇదిలావుంటే భారత్-కెనడా దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కెనడా పౌరులకు వీసాలు ఇవ్వడాన్ని భారత్ నిలిపేసింది.

## బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో యువకుడి ఆత్మహత్య

**లఖ్‌నవూ:** ఉత్తర్ ప్రదేశ్ కి చెందిన ఓ బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. బీజేపీ ఎమ్మెల్యే యోగేశ్ శుక్లా కి చెందిన మీడియా విభాగంలో శ్రేష్ట తివారీ(23) అనే యువకుడు పని చేస్తున్నాడు. అతను ఓ అమ్మాయితో ప్రేమలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే టైంలో వారిరువురికి మధ్య గొడవ జరిగింది. తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఎమ్మెల్యే నివాసంలో ప్రియురాలికి వీడియో కాల్ చేశాడు. తాను చనిపోతున్నట్లు హెచ్చరిస్తూ ఆమె ముందే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడం తో దారుణం చోటు చేసుకుంది. ప్రియురాలు పోలీసుల కు సమాచారం అందిం చింది. యువకు డు సూసైడ్ చేసుకున్న గది తలుపు పగలగొట్టి చూడగా అప్పటికే ప్రాణాలు విడిచాడు. పోలీసులు ప్రియురాలి ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆసియా క్రీడలు 2023లో జరుగుతున్నా..

## 'ఏషియన్స్ గేమ్స్-2022' అని ఎందుకంటున్నారు..?

**హాంగ్జౌ:** చైనాలోని హాంగ్జౌ వేదికగా ప్రస్తుతం 19వ ఎడిషన్ ఆసియా క్రీడలు జరుగుతున్నాయి. ఈ క్రీడలు 2023వ సంవత్సరంలో జరుగుతున్నప్పటికీ అధికారికంగా మాత్రం 'ఏషియన్ గేమ్స్ 2022' అనే ప్రస్తావిస్తున్నారు. ఆటలు జరిగే ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బోర్డులపైన, గెలిచిన క్రీడాకారులకు అందజేసే పతకాలపైన 'ఏషియన్ గేమ్స్ 2022' అనే ప్రచురిస్తున్నారు. అయితే ఈ గేమ్స్ 2023లో జరుగుతుంటే 2022 అని ఎందుకు ప్రస్తావిస్తున్నారనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఏషియన్ గేమ్స్‌ను ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. అందులో భాగంగా 19వ ఎడిషన్ 2022లో, 20వ ఎడిషన్ 2026లో జరుగాల్సి ఉంది. కానీ, చైనా జీరో కొవిడ్ పాలసీ కారణంగా 2022లో ఆసియా క్రీడలు నిర్వహించడం సాధ్యం కాలేదు. దాంతో 2023కు వాయిదా పడ్డాయి.

2022లో జరుగాల్సిన క్రీడలే 2023లో జరుగుతున్నందున ఈ క్రీడలను అన్ని చోట్లా అధికారి కంగా 2022 ఆసియా క్రీడలుగానే ప్రస్తావిస్తున్నారు.

2022 క్రీడలను 2023లో నిర్వహిస్తున్నప్పటికీ ఏ ఆటంకం లేకపోతే 20వ ఎడిషన్ ఆసియా క్రీడలు 2026లోనే జరుగ నున్నాయి.




## ఎన్డీయేకు ఉద్వాసన చెప్పిన అన్నాడీఎంకే

**చెన్నై:** అన్నాడీఎంకే సంచలన నిర్ణయం తీసుకుంది. భారతీయ జనతా పార్టీ తోనూ, జాతీయ ప్రజాస్వామ్య కూటమి తోనూ పొత్తును తెగతెంపులు చేసుకున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని తమ పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించినట్టు అన్నాడీఎంకే డిప్యూటీ కోఆర్డినేటర్ కేపీ మునుసామి ప్రకటించారు.

బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో తలెత్తిన సమస్యలను మునుసామి ప్రస్తావిస్తూ, అన్నాడీఎంకే మాజీ నేతలపైన, తమ ప్రధాన కార్యదర్శి ఈపీఎస్ పైన, తమ పార్టీ కార్యకర్తలపైన ఏడాదిగా బీజేపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తోందన్నారు. అటు బీజేపీతోనూ, ఇటు ఎన్డీయేతోనూ అన్నిరకాల పొత్తులకు ఉద్వాసన చెప్పాలని అన్నాడీఎంకే నిర్ణయం తీసుకోవడానికి ఇదొక కారణమని చెప్పారు. పొత్తులకు ఉద్వాసన చెబుతూ అన్నాడీఎంకే ఏకగ్రీవంగా



తీర్మానాన్ని సోమవారంనాడు ఆమోదించినట్టు తెలిపారు. తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు చెప్పారు. కాగా, బీజేపీతోనూ, ఎన్డీయేతోనూ అన్నాడీఎంకే తెగతెంపులు చేసుకున్నట్టు ప్రకటించగానే ఆ పార్టీ కార్యకర్తలు చెన్నైలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## హైదరాబాద్ బాలికను ప్రశంసించిన ప్రధాని

**ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం ద్వారా అనేక విషయాలపై ప్రసంగిస్తుంటారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని మోడీ ప్రసంగించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటారు. అయితే, 'మన్ కీ బాత్' 105వ ఎపిసోడ్‌లో భాగంగా మాట్లాడిన ప్రధాని మోడీ.. హైదరాబాద్ సనత్‌నగర్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఆకర్షణ సతీశ్‌పై ప్రశంసలు కురిపించారు. చిన్నప్పటినుంచే సేవా భావాన్ని అలవర్చుకున్న ఆకర్షణ సతీశ్‌ను ప్రధాని మోడీ అభినందించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న 7వ తరగతి చదువుతున్న 11 ఏళ్ల విద్యార్థిని ఆకర్షణ సతీష్, లైబ్రరీలను ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలలో పుస్తక పఠన అలవాటును పెంపొందించేందుకు కృషి చేస్తోంది.

మొదటగా అధికారుల అనుమతితో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో గ్రంథాల యాన్ని ఏర్పాటు చేసింది. అంతేకాకుండా వివిధ ప్రాంతా ల్లో పిల్లల కోసం మరో ఆరు లైబ్రరీలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆమె లైబ్రరీలలో 6,000 కంటే ఎక్కువ పుస్తకాలు ఉన్నాయి. పుస్తక పఠనంపై ఉన్న ఆసక్తితో ఇతరులను కూడా చదివించాలన్న ఆశయంతో తండ్రి డా. సతీశ్ కుమార్ ప్రోత్సాహంతో పుస్తకాలను సేకరించడం, లైబ్రరీలు ఏర్పాటు చేయడం అలవర్చుకుంది. అయితే, చిన్న వయసులోనే సమాజానికి తన వంతు కృషి చేస్తున్నం దుకు ఆకర్షణ సతీష్‌ను ప్రధాని మోడీ మన్ కీ బాత్ ద్వారా అభినందించారు. "ఆకర్షణ సతీశ్ చదవడం, కొత్త



విషయాలను నేర్చుకోవడంలో ఉన్న ఆనందాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఆకర్షణ సతీశ్ కృషికి నా అభినందనలు. ఆకర్షణను చూసి గర్విస్తున్నాను" అంటూ చిన్నారి ప్రయత్నాన్ని మోడీ అభినందించారు. గతంలో ఆకర్షణ ప్రయత్నాన్ని మెచ్చిన రాష్ట్రపతి కూడా ప్రశంసించారు. అంతేకాకుండా ఆకర్షణ లైబ్రరీలను ఏర్పాటు చేయడంపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజనీ కుమార్, అదనపు డీజీపీలు స్వాతి లక్రా, శిఖా గోయెల్ సహా పలువురు ఉన్నతాధికారుల ప్రశంసించారు. ఆసుపత్రి లోని పిల్లలకు పుస్తకాలు అందించాలన్న సంకల్పంతో ఇరుగుపొరుగు వారి నుంచి, బంధువుల నుంచి పుస్తకాలు సేకరించి తొలి లైబ్రరీని హాస్పిటల్ లో ఏర్పాటు చేసింది. ఆమె ఒక సంవత్సరం పాటు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో 1,036 పుస్తకాలను సేకరించి.. అనంతరం లైబ్రరీని ఏర్పాటు చేసింది. 11 ఏళ్ల వయస్సులోనే ఈ చిన్నారి చేస్తున్న ప్రయత్నాన్ని అంతా ప్రశంసిస్తున్నారు. లైబ్రరీలను ఏర్పాటు చేయడంతోపాటు.. పలు సేవా కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకుంటోంది.

# మరో మహమ్మారి ముప్పు 'డిసీజ్ X'.. హెచ్చరిస్తున్న బ్రిటన్ శాస్త్రవేత్తలు

ప్రపంచం మరో మహమ్మారి ముప్పును డిసీజ్ ఎక్స్ రూపంలో ఎదుర్కొంటోందని ఆరోగ్య రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటన్ వ్యాక్సిన్ టాస్క్‌ఫోర్స్‌కు నాయకత్వం వహిస్తున్న డేమ్ కేట్ బింగ్‌హామ్, డిసీజ్ ఎక్స్ లక్షలాది మందిని ప్రభావితం చేస్తుందని డైలీ మెయిల్ తన కథనంలో పేర్కొంది. కరోనా మహమ్మారి మాదిరిగానే ప్రపంచవ్యాప్తంగా ప్రజలు. కరోనా మహమ్మారి కంటే X వ్యాధి ప్రజలను ఏడు రెట్లు ఎక్కువగా ప్రభావితం చేస్తుందని ఆమె వెల్లడించింది. మరోవైపు, మరో కొత్త మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) చాలా కాలంగా సూచించింది. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న వైరస్‌లు వేగంగా పరివర్తన చెందుతున్నాయి. అవన్నీ మానవాళికి



ముప్పుగా పరిగణించబడవు. కానీ, వాటిలో కొన్ని మనుషులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వేలాది వైరస్‌లను కలిగి ఉన్న 25 వైరస్ కుటుంబాలను శాస్త్రవేత్తలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వాటిలో ఏదైనా వైరస్ మహమ్మారిగా మారవచ్చు. అయితే, ఈ జాబితాలో జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వైరస్‌లు లేవు. కరోనా మహమ్మారి బారిన పడిన చాలా మంది ప్రజలు వైరస్ బారి నుండి బయటపడగలిగారు. కానీ డిసీజ్ X ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మందిని ప్రభావితం చేస్తుందని డేమ్ కేట్ చెప్పారు. బ్రిటీష్ శాస్త్రవేత్తలు ఇప్పటికే డిసీజ్ ఎక్స్‌తో పోరాడేందుకు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నారని తెలుస్తోంది. దాదాపు 200 మంది శాస్త్రవేత్తలు విల్ట్‌షైర్‌లోని పోర్ట్ డౌన్ లేబొరేటరీలో జంతువుల నుండి మానవులకు వేగంగా వ్యాపించే వైరస్‌ను ఆపడానికి వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు సమాచారం.

## చైనాలో బొగ్గు గనిలో అగ్ని ప్రమాధం



చైనాలోని షాంజియావోషు బొగ్గు గనిలో అగ్ని ప్రమాదం 16 మంది మరణించారని స్థానిక అధికారులు ధృవీకరించారు. మంటలు ఆర్పివేయబడినప్పుడు, Panzhou సిటీ ప్రభుత్వం తన వెబ్సైట్లో పోస్ట్ చేసిన నోటీసు ప్రకారం "ప్రాథమిక ధృవీకరణ తర్వాత, 16మందికి ఎటువంటి ముఖ్యమైన సంకేతాలు లేవు" అని నివేదించింది. కన్వేయర్ బెల్ట్ వల్ల మంటలు చెలరేగినట్లు ప్రాథమిక అంచనా. పంఝౌ సిటీ గని రాజధాని బీజింగ్కు నైరుతి దిశలో దాదాపు 3,600 కిలోమీటర్లు (2,250 మైళ్ళు) దూరంలో ఉంది. ఇటీవలి దశాబ్దాలలో చైనా మైనింగ్ రంగంలో భద్రతలో మెరుగుదలలు ఉన్నప్పటికీ, ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. తరచుగా భద్రతా నిబంధనలను తగినంతగా అమలు చేయకపోవడం వల్ల, ముఖ్యంగా అత్యంత ప్రాథమిక సైట్లలో. ఫిబ్రవరిలో, ఉత్తర ఇన్నర్ మంగోలియాలో బొగ్గు గని కూలి డజన్ల కొద్దీ వ్యక్తులు వాహనాలను శిధిలాల పర్వతం కింద పాతిపెట్టింది. జూన్ వరకు తుది మరణాల సంఖ్యను అధికారులు వెల్లడించ లేదు. 53 మంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు.

## నైజీరియాలో గన్‌మెన్ కాల్పుల్లో 14 మంది మృతి



నైజీరియా దేశంలో ముష్కరుల దాడిలో 14 మంది మరణించారు. నైజీరియా దేశంలోని వాయువ్య జంఫారా రాష్ట్రంలోని రెండు కమ్యూనిటీలకు చెందిన 60 మందిని ముష్కరులు కిడ్నాప్ చేశారు. సాయుధ వ్యక్తులు రాష్ట్రంలోని ఒక విశ్వవిద్యాలయం నుంచి డజన్ల కొద్దీ మందిని కిడ్నాప్ చేశారు. కిడ్నాప్ అయిన వారిలో మహిళలు, పిల్లలు ఎక్కువగా ఉన్నారు. నైజీరియాలో ముష్కరులు ఆదివారం 8 మందిని హతమార్చారు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఇస్లామిక్ తిరుగుబాటుదారులు మిలిటరీ ఎస్కార్ట్‌లో వాహనాల కాన్వాయ్‌పై మెరుపుదాడికి పాల్పడ్డారని, ఇద్దరు సైనికులు, నలుగురు పౌరులు మరణించారని పోలీసులు తెలిపారు. దాడి చేసిన వ్యక్తులు ఐదు వాహనాలకు నిప్పుపెట్టి, ఒక ట్రక్కుతో వెళ్లిపోయారని ప్రత్యక్ష సాక్షి చెప్పారు. మూడు గ్రూపులుగా ఉన్న ముష్కరులు ఆర్మీ స్థావరంపై దాడి చేశారు. బందిపోట్లు తుపాకులు, ఇతర ఆయుధాలతో అనేక మోటార్ సైకిళ్లను నడుపుతూ అప్పుడప్పుడు కాల్పులు జరుపుతున్నారని మాగామి నివాసి షుఐబు హరునా చెప్పారు. నైజీరియాలో ఇంధన రాయితీ తొలగింపు, ఆర్థిక సంస్కరణలతో ఆ దేశ పౌరులు ఆగ్రహం చెందారు. జంఫారాలోని గ్రామీణ మాగామి కమ్యూనిటీలోని ఫార్వర్డ్ ఆర్మీ బేస్‌పై ఆదివారం తెల్లవారుజామున ముష్కరులు దాడికి ప్రయత్నించారని, అయితే దాడిని తిప్పికొట్టారని స్థానిక నివాసితులు తెలిపారు.

## అమెరికాలో నిర్మించనున్న లక్ష్మీ నారాయణన్ ఆలయం..అక్టోబర్ 8న ప్రారంభం

2011లో ప్రారంభమైన ఈ ఆలయ నిర్మాణం తుది దశకు చేరుకున్న నేపథ్యంలో.. వచ్చే నెల 8న ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఆలయం భారతదేశం వెలుపల నిర్మించబడిన రెండవ అతిపెద్ద ఆలయం అని నమ్ముతారు. న్యూఢిల్లీలోని అక్ శారదామ్ సంస్థకు చెందిన లక్ష్మీ నారాయణన్ ఆలయ నిర్వాహకులు అమెరికాలోని న్యూజెర్సీలోని రాబిన్స్‌విల్లేలో ఈ గొప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ ఆలయం 183 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతమైన కళ మరియు శిల్పాలతో విస్తరించి ఉంది. అయితే అన్ని పనులు పూర్తి చేసి అక్టోబర్



18 నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తామని సమాచారం. ఈ వేద దేవాలయంలో 10,000 విగ్రహాలు ప్రతిష్టించబడ్డాయి. భారతీయ కళ, సంస్కృతి మరియు సంప్రదాయాలను హైలైట్ చేయడానికి సంగీత వాయిద్యాలు మరియు నృత్య కదలికలను వర్ణించే అనేక శిల్పాలు కూడా ఉన్నాయి. పిరమిడ్ ఆకారంలో గర్భగుడి, 12 ఉప ఆలయాలు, తొమ్మిది గోపురాలు, తొమ్మిది గోపురాలతో కూడిన ప్రధాన ఆలయంతో ఈ ఆలయం నిర్మించబడింది. వేసవి ఎండ, వర్షం, చలితో సహ ఎలాంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకునేలా ప్రపంచ స్థాయి గ్రానైట్, మార్బుల్ పొదగబడి ఉంటాయి.

## భూమికి చేరిన నాసా 'వ్యోమనౌక'..



సౌర కుంటుంబం, భూమి వాటి పుట్టుక సహా ఎన్నో ప్రశ్నలకు జవాబు కనుగొనేందుకు అమెరికా అంతరిక్ష సంస్థ- నాసా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఒసైరిస్-రెక్స్' విజయవంతంగా భూమికి తిరిగి వచ్చింది. దాదాపు ఏడేళ్ల పాటు రోదసిలో ప్రయాణించి బెన్ను అనే గ్రహం నుంచి శకలం నుంచి నమూనాలను భూమికి తీసుకొచ్చింది. ఆదివారం రాత్రి 8.30 గంటలకు శాంపిల్ క్యాప్సూల్ పుడమికి చేరింది. భూఉపరితలానికి లక్ష కిలోమీటర్ల దూరంలో ఉండగా.. వ్యోమనౌక నుంచి శాంపిల్ క్యాప్సూల్ విడిపోయింది. ఆ తర్వాత నాలుగు గంటలు ప్రయాణించాక క్యాప్సూల్ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. అనంతరం 13 నిమిషాల పాటు దట్టమైన వాతావరణాన్ని చీల్చుకుంటూ గంటకు 44 వేల 500 కిలోమీటర్ల వేగంతో నేల దిశగా దూసుకొచ్చింది. ఆ సమయంలో గాలి రాపిడి వల్ల చెలరేగిన 3వేల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను ఉష్ణ రక్షణ కవచం సాయంతో తట్టుకోగలిగింది. పారాచూట్లు దశలవారీగా విచ్చుకొని క్యాప్సూల్ వేగాన్ని తగ్గించాయి. అమెరికాలోని యూటా ఎడారిలో నిర్జన ప్రాంతంలో అది సురక్షితంగా దిగింది. హెలికాప్టర్‌లో వచ్చిన బృందాలు దీన్ని సేకరించి, సమీపంలోని తాత్కాలిక క్లీన్ రూమ్‌లోకి తరలించాయి. ఆ తర్వాత హ్యూస్టన్‌లోని నాసా జాన్సన్ స్పేస్ సెంటర్‌కు పంపుతారు. 450 కోట్ల ఏళ్ల కిందట సౌర కుటుంబం పుట్టుకకు సంబంధించి కొత్త విషయాలు వెలుగులోకి తీసుకురావచ్చని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సముద్రంపైనే తేలియాడే కంచెలు వేస్తున్న చైనా..

దక్షిణ చైనా సముద్రంలో తేలియాడే కంచెను ఏర్పాటు చేశారు. అయితే తమ దేశానికి చెందిన మత్స్యకారుల బోట్లు వివాదాస్పద ప్రాంతంలోకి రాకుండా ఉండేందుకు బీజింగ్ ఈ పని చేసిందని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. ఈ మేరకు ఫిలిప్పీన్స్ కోస్టుగార్డ్ ప్రతినిధి జైటర్రేలా ట్విటర్లో స్పందించారు. సాధారణ సముద్ర గస్తీ సమయంలో శుక్రవారం ఫిలిప్పీన్స్ కోస్టుగార్డు ఈ తేలియాడే కంచెను



గుర్తించింది. దీనిపొడవు దాదాపు 900 అడుగుల పైనే ఉంది. "చైనా కోస్టుగార్డ్ అడ్డంకులను ఫిలిప్పీన్స్ కోస్టుగార్డ్, బ్యూరో ఆఫ్ ఫిషరీస్ అండ్ అక్వాటిక్ రిసోర్స్ ఖండిస్తోంది. బాజో డె మాసిన్క్ అగ్నేయ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకొంది. ఇక్కడ ఉన్న సముద్ర దిబ్బల వైపు మా చేపల వేట పడవలు రాకుండా ఇలా చేస్తోంది. ఇది మా జాలర్ల జీవనోపాధిని దెబ్బతీస్తోంది" అని ఫిలిప్పీన్స్ కోస్టుగార్డ్ ప్రతినిధి వెల్లడించారు. ఇక్కడ చైనా బోట్లు ఫిలిప్పీన్స్ నౌకలను 15 సార్లు రేడియోసెట్లో హెచ్చరించాయి. చైనా చట్టాలను ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నాయి. కానీ, ఫిలిప్పీన్స్ నౌకలో కొందరు మీడియా సిబ్బంది ఉన్నారని తెలుసుకొని చైనా నౌకలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. దీనిపై మనీలాలోని చైనా దౌత్య కార్యాలయం స్పందించలేదు. మరో వైపు చైనా ఈ ప్రకటనను ఖండించిది. ఫిలిప్పీన్స్ రాజకీయ ఆరోపణల కోసం తప్పుడు సమాచారాన్ని వాడుకుంటోం దని పేర్కొంది. ఈ అరోపణలు పూర్తిగా ఆధారహితమని వెల్లడించింది. ఈ మేరకు చైనా ప్రతినిధి మావో నింగ్ ప్రకటన వెలువరించారు. చైనాకు చెందిన భారీ పడవలు ముందస్తుగానే తమపై నిఘా వేశాయని ఫిలిప్పీన్స్ మత్స్యకారులు చెబుతున్నారు. తాము ఆ ప్రాంతానికి వెళ్లిన సమయంలో అవి తేలియాడే కంచెను అక్కడ వేస్తున్నట్లు వెల్లడించారు. బాజో డె మాసిన్క్ అనేది సముద్రంలోని ఓ వ్యూహాత్మక దిబ్బ. ఇక్కడ చేపలు సమృద్ధిగా ఉంటాయి. ఫిలిప్పీన్స్ ద్వీపం లూజోన్ కు 200 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. చైనీయులు ఈ ప్రాంతాన్ని హువాంగ్ యాండావో అంటారు. దక్షిణ చైనా సముద్రంలోని వివాదాస్పద ప్రాంతాల్లో ఇది కూడా ఒకటి.


సీఐడీ దర్యాప్తు తీరు రాజ్యాంగ విరుద్ధం
• అయాచిత లబ్ధి చేయాలని చంద్రబాబు, వైఎస్ ఏనాడూ కోరలేదు
• అధికారం ఉందని అడ్డదారులు తొక్కితే ప్రజలు బుద్ధి చెబుతారు
• 'ఈటీవీ'తో ఏపీ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం
ఉండదని స్పష్టం చేశారు. అమలు తీరులో తప్పులు జరిగితే సంబంధిత అధికారినే బాధ్యుడిని చేయాలని, ముఖ్యమంత్రి లేదా మంత్రిని నిందించడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుందని పేర్కొన్నారు. గురువారం
'ఈటీవీ'తో మాట్లాడారు...
CID
వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి
నాకు లబ్ధి చేకూర్చాలని చంద్రబాబు ఏనాడు నన్ను కోరలేదు..
ఆయన హయాంలో జాతీయ క్రీడలు కూడా నిర్వహించాను